

JOIN NOW
GET THE LATEST UPDATES AND NEWS DIRECTLY THROUGH THE WHATSAPP
STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 107 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 మంగళవారం 01 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




1959 - 2024

దివంగత షఫీఉల్లా ఖాన్

మాజీ మేనేజింగ్ ఎడిటర్



- మంటలు చెలరేగి పదిమంది దుర్మరణం
- వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు
- వివిధ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స

# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

సంగారెడ్డి,జూన్26సమయజ్యోతి:

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు









## కర్ణాటకలో సిఎం మార్పు వ్యవహారం

### అంతా అదిష్టానం చేతిలో ఉందన్న ఖర్గే

బెంగళూరు,జూన్ 30సమయజ్యోతి:

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు జరగనుందని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు సీఎం పగ్గాలు కట్టబెట్టబోతున్నారని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. రాజధాని బెంగళూరులో మీడియా ఈ అంశంపై ప్రశ్నించడంతో ఆయన సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రి మార్పు అంశం పార్టీ హైకమాండ్ చేతిలో ఉందని, పార్టీ హైకమాండ్‌లో ఏం జరుగుతుందనే విషయాన్ని ఏ ఒక్కరూ బయటికి చెప్పరని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఈ విషయంలో చర్య తీసుకునే హక్కు హైకమాండ్‌కు మాత్రమే ఉందని, కాబట్టి విషయాన్ని హైకమాండ్‌కే వదిలేద్దామని చెప్పారు. దీనిపై ఎవరూ అనవసరమైన సమస్యలు సృష్టించవద్దని ఆయన కోరారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు వార్తలు నిజమేనా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఖర్గే పైవిధంగా స్పందించారు. డీకే శివకుమార్ కర్ణాటక సీఎం కాబోతున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్‌ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం అదే విషయం చెప్పడంచర్చనీయాంశంగా మారింది. మరో రెండుమూడు నెలల్లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని హుస్సేన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం హైకమాండ్ శివకుమార్ గురించే యోచిస్తోందని అన్నారు. డీకే శివకుమార్‌కు అత్యంత సన్నిహితుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది.

## సిఎస్ నేతృత్వంలో సహాయక చర్యల కమిటీ



### నేడు ఘటనా స్థలానికి సిఎం రేవంత్

హైదరాబాద్,జూన్ 30సమయజ్యోతి:

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు ఆరా తీసారు. సంఘటనా స్థలాన్ని మంగళవారం సందర్శించనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలో సహాయకచర్యల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేశారు.క మిటీలో సభ్యులుగా డీఆర్ఎఫ్ స్పెషల్ సీఎస్, కార్మిక శాఖ సీఎస్‌ను నియమించారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను కమిటీ సిఫార్సు చేయనుంది. మరోవైపు క్షేత్రస్థాయిలో జరుగుతున్న సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సీఎం ఆరాతీస్తున్నారు. తాజా పరిస్థితులను మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌లను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేప ట్టాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఉదయం10గంటలకు ఘటనాస్థలికి సీఎం వెళ్లనున్నారు.

## మరోమారు ప్రధాని మోడీ విదేశీ యానం

### బ్రెజిల్‌లో బ్రిక్స్ సదస్సుకు హాజరు

### 2 నుంచి ఘనా తదితరు దేశాల్లో పర్యటన ఖరారు

న్యూఢిల్లీ,జూన్ 30సమయజ్యోతి:

ప్రధాని నరేంద్ర మోదీ ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. జులై 2 నుంచి ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాల్లో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖలోని ఆర్థిక సంబంధాల కార్యదర్శి వెల్లడించారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా తొలుత జూలై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారని తెలిపారు.

2లో

## బిసిలకు 42శాతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కవిత విమర్శలు
- 17న రైల్ రోకో కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్,జూన్ 30సమయజ్యోతి:

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా జూలై 17న రైల్ రోకో నిర్వహించిన తీరుతామని తేల్చిచెప్పారు.



2లో



## ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

### క్షతగాత్రులకు హరీష్ రావు పరామర్శ

### మృతుల కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్

హైదరాబాద్,జూన్ 30సమయజ్యోతి:

పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతోనే పాశమైలారం ప్రమాదం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ధ్వజమెత్తారు. పాశమైలారం పరిశ్రమ పేలుడు ఘటనపై మాజీ మంత్రి, హరీష్ రావు తీవ్రంగా స్పందించారు.

## ఉచిత బస్సు పొందిన 191 కోట్ల మంది మహిళలు

- వారి ప్రయాణం విలువ రూ.6,300 కోట్లు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,జూన్ 30సమయజ్యోతి:

హైదరాబాద్ నగరంలో కొత్తకాలనీలు పెరుగుతున్నాయని, అందుకు అనుగుణంగా రూట్లలో ప్రయాణికుల సౌకర్యాలు పెంచేలా ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నామని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డిమాండ్‌కు అనుగుణంగా సర్వీసులు నడిపేంద ఆర్టీసి సిద్దంగా ఉందన్నారు. ఒకే రూట్‌లో వెళ్లే వారుంటే అధికారుల దృ తీసుకురావాలని, వారికి ప్రత్యేక బస్సులు వేస్తామని హామీ ఇచ్చారు.

2లో



# విధేయత.. సీనియారిటికే ప్రాధాన్యం

## తెలంగాణ బిజెపి సారథిగా రామచంద్రరావు

### అందరినీ కలుపుకుని పోతానని వెల్లడి

### ప్రత్యక్ష ఎన్నికే మేలంటున్న రాజాసింగ్

**హైదరాబాద్,జూన్26సమయజ్యోతి:**

తెలంగాణ భాజపా అధ్యక్షుడిగా ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. ఈ పదవికి మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేరు ఖరారైంది. ఈ మేరకు నామినేషన్ వేయాలని పార్టీ అధిష్ఠానం ఆయన్ను ఆదేశించింది. మధ్యాహ్నం 2 గంటలకు రామచందర్‌రావు నామినేషన్ దాఖలు చేసారు. రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు ఎవరికి అప్పగించాలన్న విషయంపై భాజపా అగ్రనేతలు తీవ్ర కసరత్తు చేశారు. ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేర్లు బలంగా వినిపించాయి. ఈ క్రమంలో రామచందర్‌రావు పేరును ఖరారు చేశారు. ఆరెస్సెస్‌తో పాటు కొందరు సీనియర్ నేతలు ఆయన పేరును బలంగా ప్రతిపాదించినట్లు తెలిసింది. అధికార కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం, పార్టీని బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలను కొత్త అధ్యక్షుని ఎంపికలో పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఇకపోతే గత 40 ఏళ్లుగా పార్టీలో రామచంద్రరావు వివిధ హోదాల్లో పనిచేశారు. విద్యార్థి పరిషత్ నాయకుడిగా, లాయర్‌గా సేవలు అందించారు. ముందునుంచి పార్టీలో ఉంటూ సేవ చేసిన కారణంగా ఆయనను అధ్యక్ష పదవి వరించింది. అంతా కలిసికట్టుగా ముందుకెళ్తాం అని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు తెలిపారు. బిజెపి పార్టీలో ఆధిపత్య పోరు లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వివాద రహితుడుగా అవకాశం ఇచ్చిందని, 40 ఏళ్లుగా పార్టీకి చేస్తున్న సేవను అధిష్టానం గుర్తించిందని తెలియజేశారు. ఇప్పటికే ఆశావాహుల్లో అనేక మంది పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరును జాతీయ నాయకత్వం ఖరారు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నారు. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు వెల్లడించారు. ఇక తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నికకు సంబంధించి ఆదివారం నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ కేంద్రమంత్రి శోభా కరండ్లజే సమక్షంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. రామచందర్‌రావు నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీ నారాయణ స్వీకరించనున్నారు. పార్టీ విధేయుడిగా, సౌమ్యుడిగా గుర్తింపు పొందిన రామచందర్ రావుకే సంఘ్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. మంగళవారం రామచందర్ రావు పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఇదిలావుంటే గోషామహల్ ఎ÷–మెల్యే రాజాసింగ్ మరోమారు సంచలన ప్రకటన చేశారు. తెలంగాణలో భాజపా అధ్యక్షుడి నియామకంపై ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలి. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం. తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలి' అని రాజాసింగ్ పేర్కొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ - 11 ను విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆపరేషన్ ముస్కాన్ ఫేజ్-11,ఆపరేషన్ స్మైల్ పై బాలల రక్షణ విభాగం (ఐసీపీఎస్),డిడబ్ల్యూఓ ఆధ్వర్యంలో కన్వర్జెన్స్ సమావేశంను కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ విభాగాలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,జూలై 1 నుంచి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్‌ను అన్ని శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించాలన్నారు.ప్రతి అధికారి పక్కా ప్రణాళిక రూపొందించుకొని బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేలా కృషి చేయాలన్నారు.బాలకార్మికులు కనిపిస్తే 1098 కు వెంటనే సమాచారం అందించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారికి చట్ట ప్రకారం శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఆదిలాబాద్,ఉట్నూర్ డివిజనల్ లో ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఈ బృందాలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇటుక బట్టీలు,వివిధ రకాల పరిశ్రమలు,బస్ స్టేషన్‌లు,ట్రాఫిక్ జంక్షన్‌ల వద్ద క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు.ఈ సందర్భంగా ఇటీవలే బాల కార్మికుడిని పనిలో పెట్టుకున్నందుకు ఓనర్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి జిల్లాలో దుకాణాలను తనిఖీ చేసి బాల కార్మికులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.బడీడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో,హాస్టల్ లో,రెసిడెన్షియల్ స్కూల్ లో అడ్మిషన్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మిషన్ వాత్సల్య యాప్ లో అప్ లోడ్ చేయాలన్నారు.ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ కి ఇప్పటివరకు ఎన్ని కాల్స్ వచ్చాయి,చైల్డ్ మ్యారేజ్ లు ఎన్ని అయ్యాయి,చైల్డ్ బెగ్గింగ్ ఎంతమందిని గుర్తించారు,గుర్తించి ఏం చర్యలు తీసుకున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని దిశా నిర్దేశం చేశారు.ఆపరేషన్ ముస్కాన్ ముఖ్య ఉద్దేశం తప్పిపోయిన పిల్లలను తిరిగి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చుటకు దర్పన్ ఆప్ ఉపయోగించాలని సూచించారు.భిక్షాటన పిల్లలను వీధి బాలలను బాండెడ్ లేబర్ పిల్లలను గుర్తించి వారందరికి పునరావాసం కల్పిస్తూ పాఠశాలలో చేర్పించి పిల్లల భవిష్యత్తును చక్కదిద్దేలా ఆయా శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టి ఈ ఆపరేషన్ ముష్కాన్ ను విజయవంతం చేయాలని అన్నారు.సమావేశం చివరలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా,డిప్యూటీ లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్,సిడబ్ల్యూసీ చైర్మన్ (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) వెంకట్ స్వామి,సభ్యులు దశరథ్,డేవిడ్,సమీరుల్లా ఖాన్,సిఐలు చంద్రశేఖర్,అంజమ్మ,పద్మ,గుణవంత్ రావు,ఎస్సై హకీం,చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్,ష్యూర్ ఎన్జీవో డిస్టిక్ కోఆర్డినేటర్ కె.వినోద్,డిసిపి యు సిబ్బంది పద్మ,అశ్విని,శ్రీకాంత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. నేపాశమైలారం పారిశ్రామిక వాడలో ఘోర ప్రమాదంలో గాయపడినవారిని హరీష్ రావుతో పాటు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రావు కలిసి పటాన్ చెరులోని ధ్రువ ఆసుపత్రిని సందర్శించారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదం జరిగి ఐదు గంటలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 150 మంది వరకు కార్మికులు ఉన్నారని, అయితే ఇప్పటివరకు 60 మంది ఆచూకీ లభించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. అస్పత్రిలో 11 మంది గాయపడిన వారు చికిత్స పొందుతుండగా.. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందన్నారు. వెంటనే మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని.. దీనికోసం జిల్లాకు చెందిన ఎస్పీ, కలెక్టర్ లను ఫోన్ ద్వారా సంప్రదించి.. పరిస్థితి విషమంగా ఉన్న వారిని హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అంతేకాకుండా, ఈ ఘటనలో మరణించిన కార్మిక కుటుంబాలకు తక్షణమే రూ. కోటి ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలు తమ బంధువుల ఆచూకీ లేక ఆందోళనకు గురవుతున్నాయని తెలిపారు.

# అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

### నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లా

### అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్

**హైదరాబాద్,జూన్ 30సమయజ్యోతి:**

కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్ట్‌ల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్ట్‌ల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంటూ్గ ÷ర్ అయ్యారు.శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్్గ ÷ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోదీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎ ల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారంకాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

మొదటి పేజీ తరువాయి

# మరోమారు ప్రధాని మోడీ విదేశీ యానం

బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్తున్న ప్రధాని.. ఈ నేపథ్యంలో గ్లోబల్ సౌత్‌లోని పలు కీలక దేశాలతో భారత్ సంబంధాలను విస్తరించడమే లక్ష్యంగా తన పర్యటన కొనసాగించనున్నారు. దీంతో గత 11 ఏళ్లలో మోదీ అత్యంత సుదీర్ఘమైన దౌత్య పర్యటనల్లో ఇదీ ఒకటి కానుంది. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారన్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించి.. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారంపై భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఉన్న అవకాశాలపై నేతలిద్దరూ చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. జులై 9 వరకు కొనసాగే ఎనిమిది రోజుల పర్యటనలో ప్రధాని రెండు ఖండాలను కవర్ చేయనున్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒకేసారి ఐదు దేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి. 2016లో ఆయన అమెరికా, మెక్సికో, స్విట్జర్లాండ్, అఎ÷–గానిస్థాన్, ఖతార్‌లో ఒకేసారి పర్యటించారు. అలాగే, 2015 జులైలో ఆయన ఎనిమిది రోజుల పాటు ఆరు దేశాల్లో పర్యటించారు. ఆ సమయంలో రష్యాతో పాటు మధ్య ఆసియా దేశాల్లో మోదీ పర్యటన కొనసాగింది. ఇకపోతే.. ఈసారి జరగనున్న సుదీర్ఘ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ తొలుత జులై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఘనాలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటన సందర్భంగా మోదీ.. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించనున్నారు. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారం తదితర అంశాలపై ఆ దేశాధ్యక్షుడితో చర్చిస్తారని విదేశాంగ శాఖ తెలిపింది. అనంతరం ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగొలలో జులై 3, 4 తేదీల్లో పర్యటించనున్నారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. అనంతరం జులై 4న అ÷–జ్గ÷ంటీనాకు వెళ్లనున్న ప్రధాని మోదీ.. 5వ తేదీ వరకు అక్కడే పర్యటిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించే అంశంపై అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో విస్తృత చర్చలు జరుపుతారు. ప్రధాని ద్వైపాక్షిక పర్యటన భారత్, అ÷–జ్గ÷ంటీనా మధ్య బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అనంతరం బ్రెజిల్‌లో 5నుంచి 8వ తేదీ వరకు ప్రధాని మోదీ పర్యటిస్తారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ సదస్సులో పాల్గొని ప్రపంచంలో పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకోనున్నారు. ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి భద్రతలు, కృత్రిమ మేధస్సును బాధ్యతాయుతంగా ఉపయోగించడం, వాతావరణం, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలతో పాటు పలు కీలక అంశాలను ప్రస్తావించే వకాశం ఉంది. అలాగే, ఈ సదస్సు నేపథ్యంలోనే పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అనంతరం 9న నమీబియాకు వెళ్లి.. ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. నమీబియా పార్లమెంటులోనూ ప్రధాని ప్రసంగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఉచిత బస్సు పొందిన 191 కోట్ల మంది మహిళలు

మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీలో ఇప్పటి వరకు 191 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, వారి ప్రయాణం విలువ రూ.6,300 కోట్లు ఉంటుందని మంత్రి తెలిపారు. ముషీరాబాద్‌లో పదవీవిరమణ పొందుతున్న 14 మంది ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవల్ని కొనియాడారు. అంతకుముందు అధునాతన టెక్నాలజీ ద్వారా ఆర్టీసీ అమలు చేస్తోన్న డిజిటల్ పేమెంట్స్ అమలును మంత్రి పొన్నం పరిశీలించారు. రవాణా శాఖ చెక్‌పోస్టుల మూసివేత అంశం కేంద్రం ప్రతిపాదనలో ఉందని, దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఈవీ పాలసీ తీసుకొచ్చిందని, రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌లో మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. ఆటోమెటిక్ డ్రైవింగ్ టెస్టులు సాంకేతికంగా అమలు చేసేలా మార్పులు చేస్తున్నామని చెప్పారు. ఆర్టీసీలో అనేక సంస్కరణలు, ఆర్టీసీ ఉద్యోగులకు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ పాత బకాయిలు చెల్లిస్తూ, నూతన నియామకాలు చేపట్టామని, కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని వివరించారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్లపై చిత్తశుద్ది లేదు

మొదటి పేజీ తరువాయి

సోమవారం తన నివాసంలో సింగరేణి జాగృతి రూపొందించిన రైల్ రోకో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. బిసి సమాజం, తెలంగాణ జాగృతి, యుపిఎఫ్ పోరాటాలతోనే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు వేర్వేరు బిల్లులు పాస్ చేసిందని గుర్తు చేశారు. ఈ బిల్లులకు చట్టబద్ధత కల్పించేందుకు వెంటనే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకే తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జూలై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చామన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన రైల్ రోకో చేసి తీరుతామని తెలిపారు. రైల్ రోకోకు సింగరేణి జాగృతి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని వెల్లడించారు. బిసిల రిజర్వేషన్ల పెంపు, రైల్ రోకో అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. జూలై 16, 17, 18 తేదీల్లో ఎవరూ ప్రయాణాలు పెట్టుకోవద్దని ఎంఎల్‌సి కవిత మరోసారి విజ్ఞప్తి చేశారు. ÷ంగరేణి కాలరీస్ సంస్థలో ఇంటర్నల్ సర్వేయర్ నోటిఫికేషన్ ఇవ్వాలని ఎంఎల్‌సి కవిత డిమాండ్ చేశారు. సింగరేణిలో పని చేస్తున్న కార్మికులు సర్వేయర్ కోర్సు పూర్తి చేసి డిజిఎంఎస్ నుంచి సర్టిఫికెట్లు అందుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంస్థలో ఇంటర్నల్ సర్వేయర్ నోటిఫికేషన్ ఇవ్వలేదని, ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి సర్వేయర్ కోర్సు పూర్తి చేసిన వారి కోసం నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు.

మొదటి పేజీ తరువాయి

# భారీ పేలుడు

ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాం÷–రతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# బిసిలంటేనే కాంగ్రెస్ పార్టీ

### సిఎం రెడ్డి అయితే..అధ్యక్షుడు బిసి

### బిజెపి బిసిలను వంచించిందన్న పొన్నం

**హైదరాబాద్,జూన్ 30సమయజ్యోతి:**

బీజేపీ పార్టీ బీసీల వ్యతిరేకని మరోసారి నిరూపించుకుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముగ్గురు బీసీ ఎంపీలు ఉన్నా.. అలాగే అనేకమంది బీసీ సీనియర్ నేతలు ఉన్నా సరే.., అలాగే బీజేపీ అధ్యక్షుడు కావడానికి అన్ని అర్హతలు ఉన్నవారికి అధ్యక్ష పదవి ఇవ్వలేదని మండిపడ్డారు. గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడుని కూడా బీసీలకు ఇవ్వలేదని ఆగ్రహించారు. తాజాగా మంత్రి బీసీల విషయమై స్పందిస్తూ.. బీసీల గురించి చర్చను లేవనెత్తారు. అంతే కాకుండా ఆయన బీజేపీ ఓ ఫ్యూడల్ పార్టీ అన్నారు. బీజేపీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరగలేదు. బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వెయ్యనివ్వకుండా అడ్డుకొని నిరంకుశత్వంగా వ్యవహరించారని అన్నారు. బీజేపీలో బీసీలకు అన్యాయం జరుగుతుందని మీ పార్టీ నాయకులే వాపోతున్నారు.. దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెప్తుందని ప్రశ్నించారు. ఇకపోతే, సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. బీసీల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ.. ముఖ్యమంత్రి రెడ్డి ఉంటే, టీపీసీసీ అధ్యక్షుడిని బీసీని చేసుకున్నా మన్నారు. మేము ఒకవైపు కులగణన చేసుకొని బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ శాసన సభలో చట్టం చేసుకొని సామాజిక న్యాయం కోసం ముందుకుపోతుంటే.. బీజేపీ మరోసారి బీసీల గొంతు కోసిందని ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ బీసీల కోసం నినాదాన్ని ఎత్తుకున్నారన్నారు. తెలంగాణలో దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు న్యాయం జరిగేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అంటూ తెలియచేశారు. గతంలో బీజేపీ అధ్యక్షుడు బీసీ నేత బండి సంజయ్ ఉంటే ఎన్నికల సమయంలో ఆయనను తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేసారని గుర్తు చేశారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభాలు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి కొత్తకోట



ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఈ ఏడాది ఆయిల్ ఫామ్ సాగు 10,000 ఎకరాల లక్ష్యం పెట్టుకోవాలని ఉద్యాన శాఖ అధికారులను దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు.కొత్తకోట మండలంలోని వీవర్స్ కాలనీ దగ్గర నాగరాల తిరుపతిరెడ్డి అనే రైతు పొలంలో సోమవారం ఆయిల్ ఫామ్ మొక్కను నాటి రైతుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు పొందే పంటగా ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభానిస్తుందని ఆయన అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు రాయితీలపై డ్రిప్ సిస్టం బిందు పరికరాలు డి ఏ పి ఎరువులు ప్రభుత్వం సరఫరా చేస్తుందని అన్నారు.ఆయిల్ ఫామ్ సాగు చేసే మన ఉమ్మడి జిల్లాల్లో కొత్తకోట మండలంలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు సాగు చేసి పండించిన గెలలను ఫ్యాక్టరీలోనే అమ్ముకొని అధిక లాభాలు పొందవచ్చు అని సాధారణ వరి. పత్తి మెట్ట పంటలకు పెట్టే పెట్టుబడి కంటే తక్కువగా శ్రమ ప్రభుత్వం సబ్సిడీ ప్రోత్సాహం ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పి ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, ఉద్యాన శాఖ ఏడి విజయభాస్కర్, వ్యవసాయ అధికారిని జాస్మిన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రవీందర్ రెడ్డి, ఆయిల్ ఫామ్ సాగు రైతులు హరీష్ రెడ్డి, కావలి బుచ్చన్న, మాదన్న నాయుడు, మోహన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అరుణ కీర్తి పతాక రెడ్డికి గజల్ జాతీయ పురస్కారం

సమయజ్యోతి ప్రతినిధి హన్మకొండ

విశ్వ పుత్రిక గజల్ ఫౌండేషన్ గజల్ సాహితీ సంస్థ వార్షికోత్సవం సందర్భంగా విశ్వ పుత్రికా గజల్ ఫౌండేషన్ మరియు భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 29 ఆదివారం రాత్రి సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ వేదికగా గజల్ సంపుటాలకి గజల్ గాయకులకు జాతీయ పురస్కారాలు అందజేశారు ఈ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ విజయలక్ష్మి పండిట్ డాక్టర్ బిక్కి కృష్ణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎం నరసింహప్ప %×=ా% ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఇన్కమ్ టాక్స్ (రిటైర్డ్) ఆత్మీయ అతిథులుగా జల్దీ విద్యాసాగర్ మరియు రవళి పత్రిక ఎడిటర్ రామశర్మ మరియు హిందీ అనువాదకులు దక్షిణ భారత హిందీ ప్రచార సభ హైదరాబాద్ మిరియాల రాధాకృష్ణ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా వాస్తవ్యులు కవి రచయిత గజల్ గాయని గంకిడి అరుణ కీర్తి పతాక రెడ్డి కి గజల్ జాతీయ పురస్కారం శాలువా సర్టిఫికెట్ మెమెంటో తో ఘనంగా సత్కరించారు హన్మకొండ కి చెందిన అరుణ కీర్తి పతాక రెడ్డి కి అవార్డు రావడం పట్ల ఉమ్మడి వరంగల్ సాహితీ వేత్తలు హర్షం వ్యక్తం చేసారు



# ఎస్సెస్సీ టాపర్లను సన్మానించిన ఎమ్మెల్యేలు, కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో



పదవ తరగతి 2024 - 2025 వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులను జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఘనంగా సన్మానించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ నాణ్యమైన విద్యను బోధిస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదివరకటితో పోలిస్తే ప్రభుత్వ బడులలో ఉత్తీర్ణత ఎంతో మెరుగుపడిందని, ఇదే స్ఫూర్తితో వచ్చే విద్యా సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. ప్రత్యేకించి ప్రభుత్వ బడుల నిర్వహణ మెరుగయ్యేలా మహిళా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని, తమ సొంత ఇంటిని తీర్చిదిద్దుకునే విధంగానే సర్కారీ బడులలో ప్రమాణాలు మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని బడులలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. చక్కగా పనిచేసే వారిని తప్పనిసరిగా ప్రోత్సహిస్తామని, ప్రతి ఒక్కరు తమ విధులకు పూర్తి న్యాయం చేస్తూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, విద్యా, క్రీడ, పర్యాటక రంగాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రతి పాఠశాలలో సౌకర్యాలు, విద్యా బోధన మెరుగుపడేలా కృషి చేయాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు సైతం ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దాలని అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కలిగిన విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు వంటి వాటి బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో సీఎం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నారని అన్నారు. చాలాకాలం నుండి పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఇటీవలే ప్రభుత్వం పూర్తి చేసిందని గుర్తు చేశారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఇదివరకటి రెండు సంవత్సరాలలో పోలిస్తే, ఈసారి పదవ తరగతిలో జిల్లాలో సగటు ఉత్తీర్ణత మెరుగుపడిందని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాల సాధన కోసం ఇప్పటినుండే నాణ్యమైన విద్యా బోధనపై దృష్టిని కేంద్రీకరించాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం వంటి సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులకు క్రమం తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ, నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా వసతుల కొరత ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఎస్సెస్సీలో మెరుగైన ఫలితాల సాధన, అందుబాటులోకి వచ్చిన సౌకర్యాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చూడాలన్నారు. ఎస్సెస్సీలో 586 మార్కులు సాధించిన డొంకేశ్వర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తోట రక్షితను అభినందిస్తూ ముఖ్య అతిథులు సత్కరించారు. అలాగే, 584 మార్కులు సాధించిన ఓరగంటి గంగాగోపాల్, గట్టు షైనీ, 582 మార్కులు పొందిన ఎస్.దీప్తి, డి.వైశాలి, 579 మార్కులు సాధించిన వై.కీర్తన, 577 మార్కులు సాధించిన అలేఖ్య, వై.గ్రీష్మ, జంగిటి అక్షరలను ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఘనంగా సన్మానించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పల్లికొండ, డొంకేశ్వర్, రాంపూర్, మెండోరా, అమ్రాద్, చౌట్పల్లి, జక్రాన్పల్లి, మోస్రా, కల్లెడి, రెంజల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కూడా సత్కరించారు. ప్రభుత్వ బడులలో అత్యధికంగా విద్యార్థులను చేర్పించిన బోర్గం(పి) హైస్కూల్, బోధన్ రాకాసిపేట్ బాలికల ఉన్నత పాఠశాల, చిట్టాపూర్ ప్రైమరీ స్కూల్, తుంపల్లి ప్రైమరీ స్కూల్, ఫులాంగ్ బాలుర ఉచ్చతర ప్రాథమిక పాఠశాలల హెచ్.ఎంలను కూడా సత్కరించారు. సోమవారం నాటితో పదవీ విరమణ చేసిన ముగ్గురు ఎంఈఓలు, ముగ్గురు హెచ్.ఎం లను ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్, ఎం.ఈ.ఓలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గజిటెడ్ హెచ్.ఎంలు, కాంప్లెక్ హెచ్.ఎంలు, ఎంఆర్పీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 127 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ.రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రభుత్వ సలహాదారు మామ షబ్బీర్ అలీ, నిజామాబాద్ పట్టణంలో సోమవారం 27 మంది బాధితులకు సుమారు 16 లక్షల విలువైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేస్తూ ఆయన మాట్లాడారు. అనారోగ్యంతో చికిత్స కోసం అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు.పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం. రుణమాఫీ చేసి చూపించాం. రైతు భరోసా అందిస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ విద్యుత్ అందిస్తున్నాం. రాజీవ్ యువ వికాసం పథకము ద్వారా నిరుద్యోగులకు స్వయం ఉపాధి దక్కుతుందన్నారు.



# నేడు మైనారిటీ టాపర్లకు ప్రోత్సాహకాలు అందజేత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

ఈ నెల 1న ఆర్మూర్ పట్టణము సాహిదాబాద్ ఉర్దూ ఘర్ షాదీ ఖానా లో జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ మైనారిటీ టాపర్స్ లకు 'యాకూబ్ సరోష్ మెమోరియల్ మెరిట్ అవార్డు' ప్రదానోత్సవం, మైనారిటీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ చేయనున్నట్టుగా నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. టాపర్ విద్యార్థులను అభినందించి వారికి ప్రోత్సాహకాలు అందజేసి ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా జమాతే ఇస్లామీ హింద్ అర్మూర్ అధ్యక్షుడు కార్యకర్తలు తెలిపారు.

# విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు నడపాలి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం గన్నె వాని పల్లె, పోతుగల్ మీదుగా ఐదు ట్రిప్పులు బస్సులు నడపాలని కోరుతూ సిరిసిల్ల డిపో మేనేజర్ కు సోమవారము బిజెపి మండల నాయకులు కోల కృష్ణ, గన్నే వానిపల్లె నాయకులు వినతి పత్రాన్ని అందజేయగా దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు.



# యాది సభన కాంగ్రెస్ పార్టీని విమర్శించే సభన

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

ఆదివారం అమరచింత లో జరిగిన సాయి చంద్ యాది సభ రాజకీయ సభగా మారిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ఎం. అయూబ్ ఖాన్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గాయకుడు దివంగత వేద సాయి చంద్ యాది సభలో కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సబబు కాదని అన్నారు. గత ఐదేళ్లుగా మంత్రిగా ఉండి నిరంజన్ రెడ్డి జిల్లాకు, నియోజకవర్గానికి ఏమి ఓరుగా పెట్టారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో ప్రజాపాలన ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త గౌని మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మాజీ ఎంపీటీసీలు పి. తిరుమలేష్, మహంకాళి విష్ణు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోసిరి గారి విష్ణు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ వెంకటేశ్వర్ రెడ్డి, తౌఫిక్, ఎస్ శ్యామ్, మాలే గొడ్ల రాకేష్ గౌడ్,జె. ప్రకాశం, టి.రవికాంత్, కె.పెద్ద బాలరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు



# విధేయతకే బిజెపి పెద్దపీట

**తెలుగు రాష్ట్రాల్లో అధ్యక్షుల ఎన్నికలో ఇదే సూత్రం**


**తండ్రి తరవాత పార్టీ బాధ్యతలు చేపట్టబోతున్న మాధవ్**

**అమరావతి,జూన్ 30సమయజ్యోతి:**

ఆంధ్రప్రదేశ్ బీజేపీకి కొత్త అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో, పార్టీ విధేయులకు బీజేపీ పెద్దపీట వేస్తోందని మరోసారి రుజువైంది.. దశాబ్దాలు తరబడి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు కట్టబెట్టుతోంది. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాల అధ్యక్షులను ఎంపిక చేసింది. రాష్ట్ర నేతలు ఒకటి తలిస్తే.. హైకమాండ్ మరొకటి చేస్తోంది. ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తెలంగాణ అధ్యక్షుల ఎంపికలో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. సీనియర్లు, ఆశావహులకు షాకిస్తూ.. కొత్త అధ్యక్షులను ఎంపిక చేసింది. ఇక్కడ మాధవ్, తెలంగాణలో రాంచంద్రరావులు ఇద్దరూ ఆదినుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. వివిధ హోదాల్లో పార్టీకి సేవలు అందించారు. మాజీ ఎమ్మెల్సీ మాధవ్ తండ్రి చలపతిరావు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా పని చేశారు. ఇప్పుడు మాధవ్ అధ్యక్ష బాధ్యతలు చేపడితే.. తండ్రీ కొడుకులిద్దరూ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసినట్లవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇదో రికార్డు. మాధవ్ తండ్రి చలపతిరావు.. కాషాయ పార్టీకి తొలితరం నాయకుల్లో ఒకరు. ఆయన ఎమ్మెల్సీగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలి బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం ఉన్న బీజేపీ సీనియర్ నేతలకు చలపతిరావు గురువులాంటి వారు. పీవీఎన్ మాధవ్ పూర్తి పేరు పోకల వంశీ నాగేంద్ర మాధవ్. 1973 ఆగష్టు 10వ తేదీన.. విశాఖ జిల్లా మద్దిలపాలెంలో జన్మించారు. మాధవ్ ఉన్నత విద్యావంతుడు. కాస్ట్ అకౌంటెంట్ కోర్సు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదివారు. ఆయన రాజకీయ ప్రయాణం అఖిల భారత్ విద్యార్థి పరిషత్‌తో ప్రారంభమైంది. చిన్నప్పటి నుంచి రాష్ట్ర స్వయం సేవక్ సంఘ్‌లో చురుకుగా వ్యవహరించారు. విద్యార్థి నాయకుడుగా కెరీర్ ప్రారంభించిన మాధవ్.. యువ మోర్చాలో విద్యార్థి, సామాజిక అంశాలపై పోరాటం సాగించారు. ఆయన కుటుంబానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌తో పాటు బీజేపీతో విడదీయరాని అనుబంధం ఉంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన పీవీఎన్ మాధవ్.. 2009లో తొలిసారి విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2017లో టీడీపీ-బీజేపీ-జనసేన బలపరచడంతో? ఉత్తరాంధ్ర జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో దిగారు. ఆ ఎన్నికల్లో విజయం సాధించడంతో? శాసనమండలిలో తొలిసారి అడుగుపెట్టారు. ద్వితీయ ప్రాధాన్యత ఓటులో మాధవ్ గెలుపు సాధ్యం అయింది.

# వైద్యుల గొప్పదనం వెలకట్టలేనిది

## (జులై 1 జాతీయ వైద్యుల దినం సందర్భంగా)




వైద్యో నారాయణ హరి అన్న నానుడి నిజం రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరంతర సేవలకు ఈ మాత్రం గుర్తింపు చాలదేమో ప్రతి వృత్తి దేనికి అదే సాటి అయినప్పటికీ వైద్యవృత్తి వానికి భిన్నమైనది మృత్యువు చివర అంచుల దాకా వెళ్ళిన వారికి నిరంతరము ప్రాణం పోసేశక్తి ఈ వృత్తికి ఉంటుంది అందుకే వైద్య వృత్తి పవిత్రమైనది నిబద్ధత త్యాగనిరతి వైద్యులకు ఉండాలి తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కకు పెట్టేసి తెల్లకోటుకి ప్రాధాన్యత నివ్వాలి ఎదుటి వ్యక్తి ప్రాణాలు కాపాడడానికి తపన పడే వాడే నిజమైన వైద్యుడు మానవసేవే మాధవసేవే అన్నట్లు సాగే వైద్య వృత్తిలో ఎంతగా సేవా నేర్పరతి కలిగి ఉంటే అంత అటు గొప్ప వ్యక్తిగా గుర్తింపు ఉంటుంది డాక్టర్లకు సహనము ఓర్పు సేవానీరతి దయ ఉండాలి అప్పుడే రాణిస్తారు వైద్యులు ఎల్లప్పుడూ ఎయిర్ (ఏ ఐ ఆర్ )అనుసరించాలి ఎ అంటే అవైలబిలిటీ రోగులకు అందుబాటులో ఉండాలి ఏ అనగా అత్యవసర పరిస్థితి అయినా తన వైద్యం చేసే డాక్టర్ అందుబాటులో ఉంటాడన్న నమ్మకం రోగికి కలిగేటట్లు వైద్యం మెలగాలి ఐ అంటే ఇంటరెస్ట్ తను చేస్తున్న వృత్తిమీద వైద్యులకు అభిరుచి నమ్మకం ఉండాలి. ఏదో జీవనోపాధి కోసం పనిచేయకూడదు ఆర్ అంటే రెగ్యులార్టీ తను చేస్తున్న పని ఒక క్రమ పద్ధతి గా ఉండాలి నిర్దిష్టమయిన టైం టేబుల్ ఉండాలి ప్రతి డాక్టర్ ఎల్లప్పుడు రోగికి మంచి చేయాలని అనుక్షణం ఆరోగ్యాన్ని శారీరక మానసిక ధైర్యం అందించే వైద్య నారాయణలకు ఏమిచ్చి ం ు న ం తీర్చుకోవాలి. డాక్టర్ చికిత్స చేసేశాడు రోగి ఫీజు చెల్లించాడు అనుకుంటే ఆ ప్రాణదాత రుణం తీరిపోతుందా? ఆ బంధం తెగిపోతుందా ఆ దాత పోసిన ఊపిరి అనుక్షణం కృతజ్ఞతలు నింపుకొని పదేపదే గుర్తు చేస్తూ ఉండరు. అందుకే ఈ వైద్యులకు కోసం ప్రపంచమంతా ఒకరోజు కేటాయించింది అదే ప్రపంచ డాక్టర్స్ డే వాళ్ళని గుర్తు పెట్టుకునేందుకు ఈ రోజున డాక్టర్స్ అందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు సిరిసంపదలతో చల్లగా ఉండాలని దేవున్ని ప్రార్థించి శుభాకాంక్షలు తెలుపుతారు డాక్టర్స్ డే చరిత్రలో ఒక రోజు ఫీజు తీసుకున్న తీసుకోకపోయిన తను చేసే సేవ ఒకేలా ఉంటుంది రోగికి వైద్యునికి మధ్య నమ్మకం అనే బంధం కలిగి ఉండాలిడాక్టర్స్ డే చరిత్ర 1993 మార్చి 30న జార్జియాలోని విందార్లో తొలిసారిగా డాక్టర్స్ డే పాటించారు డాక్టర్ చార్లెస్ బి అల్మాండ్ వైద్యుల గౌరవంకోసం ఒకరోజు కేటాయించాలని నిర్ణయించారు గ్రీటింగ్ కార్డులు పంచడం అసువులు బాసిన వైద్యులకు పూలతో నివాళులర్పించడం ద్వారా ఉత్సవం జరిపారు డాక్టర్స్ డేనాడు ఎర్రని కార్నేషన్ పువ్వులను సాధారణంగా వాడేవారు యునైటెడ్ స్టేట్స్ లో ప్రతినిధుల సభ డాక్టర్స్ పాటిస్తూ 1958 మార్చి 30న చేసింది 1990లో నేషనల్ డాక్టర్స్ పాటించాల్సిందిగా చట్టాన్ని ప్రవేశపెట్టారు 1990లో అక్టోబర్ 30న అధ్యక్షుడు జార్జిబిషన్ మార్చి 30 నేషన్ డాక్టర్స్ డేగా పేర్కొంటూ చట్టంపై సంతకం చేశారు మన దేశంలో ప్రతి ఏటా జూలై 1న నేషనల్ డాక్టర్స్ డే ని జరుపుకుంటున్నాం ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.సి.రాయ్ గౌరవం కోసం ఈరోజు పాటిస్తున్నాము డాక్టర్ బి సి రాయ్ పుట్టినరోజు మరణించి రోజు ఒక రోజు జూలై ఒకటో తేదీ కావడం విశేషం 1962 జూలై 1 న చనిపోయారు డాక్టర్ బి సి రాయ్ 1882 జులై 1వ తేదీన బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లాలోని బకిమ్ లో జన్మించారు ఆయన పూర్తి పేరు బిధాన చంద్రరాయి తండ్రి ప్రకాష్ చంద్ర ఎక్సైంజ్ ఇన్స్పెక్టర్ బీసీ రాయ్ తోబట్టువులు ఐదుగురు తన 14 ఏటా తల్లిని కోల్పోయారు అవివాహితుడైన బీసీ రాయ్ తన ఆస్తులతో ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు అంకితం చేశారు బీసీరాయ్ 1909 -11 మధ్య కాలంలో ఇంగ్లాండ్లోని సెంటు బెర్త్ లో ఎంఆర్సిపి ఎఫ్ ఆర్ సి ఎస్ డిగ్రీలు పొందడానికి చదువు కొనసాగించి 1911 లో స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత కోల్కతా మెడికల్ లో కొంతకాలం అధ్యాపకుడిగా పని చేశారు ఈయన జాదవ్ పూర్ టీబీ హాస్పిటల్ ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ కమల నెహ్రూ హాస్పిటల్ విక్టోరియా ఇన్స్టిట్యూట్ చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్ నెలకొల్పాడు 1925రాజకీయ రంగం లో ప్రవేశించాడు బారక్ పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసి గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ బెంగాల్ గా పేరు పొందిన సురేంద్రనాథ్ బెనర్జీని ఓడించాడు ప్రత్యేకంగా మహిళల కోసం పిల్లల చిత్తరంజన్ సేవా సదన్ అనే వైద్యం ఏర్పాటు చేశారు మహిళలకు నర్సింగ్ శిక్షణ కోసం ఒక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశాడు 1922 -28 మధ్యకాలంలో కోల్కత్తా మెడికల్ జర్నలకు సంపాదకత్వ బాధ్యతలునిర్వర్తించాడు 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా నియామకమయ్యారు 1993లో కోల్కత్తా నగర మేయర్గా ఎన్నికయ్యారు 1942లో కోల్ కత్తా విశ్వవిద్యానికి వైస్ ఛాన్సలర్ గా 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా నియమింపబడ్డారు విద్యా వైద్య రంగాల్లో ఆయన సేవలకు 1944లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు 1948 జనవరి 13న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు 1961లో ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న అవార్డు అందుకున్నారు వీరి జయంతి జులై 1న వర్ధంతి కూడా కావడం విశేషం ఈయన స్మారకార్థం ప్రతి ఏడు జూలై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం గా జరుపుకోవాలని భారత ప్రభుత్వం 1962లో ప్రకటించింది వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి 1976 నుంచి డాక్టర్ బి.సి రాయ్ పేరిట అవార్డులను ప్రధానం చేస్తున్నారు నేటి వైద్యులకు వైద్య విద్యార్థులకు ఆదర్శ ప్రాయుడు డాక్టర్ బి సి రాయ్ కొవిడ్ సమయంలో డాక్టర్లు ప్రాణాలకు తెగింపు చేసి కరోనా రోగులకు ప్రాణం పోస్తూ కొంతమంది డాక్టర్లు మరణించడం బాధాకరం ఓపిక తీరిక చేసుకునే తమ జీవితం పణంగా పెట్టే వీరు తమ వృత్తికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తున్నారు డాక్టర్లు నర్సులు సరిగా సకాలంలో స్పందించకుంటే మరణాలు పెరిగేవి కొన్ని ప్రాంతాలు వీరి మీద దాడులు జరుగుతున్నాయి అయినా మొక్కవోణి దీక్షతో రోగులకు వైద్యం చేసే ప్రాణదాతలు దేవుళ్ళు వైద్యులు ఈ రోజు అయినా వారిని మనస్ఫూర్తిగా గౌరవిద్దాం వైద్య వృత్తి పవిత్రతను కాపాడుదాం వైద్యులతో స్నేహపూర్వకంగా ఉందాం మన జబ్బులను వారికి తెలియజేసి సకాలంలో చికిత్స పొందుదాం

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జులై 1వ తేదీ జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా మరియు బీసీ రాయి జన్మదిన సందర్భంగా**

# ఉత్తరప్రదేశ్ అభ్యర్థులకు సైనిక నియామకాల్లో సహాయం చేసేందుకు ఉట్నూర్‌లో జన్మస్థాన సర్టిఫికెట్,

## ఆధార్ కార్డ్ ల మోసపూరితంగా తయారు చేసిన కేసులో ముగ్గురు అరెస్టు

**ఉట్నూర్ మండలం, ఆదిలాబాద్**

**జూన్ 29, 2025**




ఉత్తరప్రదేశ్ నుంచి సైనిక ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సహాయం చేయడానికి జన్మస్థాన సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డులను నకిలీగా తయారు చేసిన కేసులో ఆదివారం ఉట్నూర్ మండలం కేంద్రంలో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.ఉట్నూర్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కాజల్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ, ఈచోడ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన షేక్ కరీం, షేక్ ఫరీద్, జాధవ్ గజనంద్ అనే ముగ్గురు నిందితులను నకిలీ పత్రాల తయారీ రాకెట్ లో పాలుపంచుకున్నట్టు గుర్తించారు. ఉత్తరప్రదేశ్ నుండి వచ్చిన 9 మంది అభ్యర్థుల నుండి ఒక్కోరి నుంచి రూ.1 లక్ష చెల్లించించి నకిలీ పత్రాలు తయారు చేసినట్టు పేర్కొన్నారు.విచారణలో కరీం, ఫరీద్ కలిసి త్వరగా డబ్బు సంపాదించేందుకు గ్యాంగ్ ఏర్పాటుచేశామని ఒప్పుకున్నారు. అభ్యర్థుల నుండి మొత్తం రూ.3 లక్షలు స్వీకరించామని, కాగా మరో నిందితుడు హుర్లిక్ (ఉత్తరప్రదేశ్) మిగిలిన మొత్తం నిధులను చేతిలో ఉంచుకున్నట్లు వెల్లడించారు.ఈ ఇద్దరు అధికారిక సంతకాలు నకిలీ చేయడంలో, నకిలీ ఆధార్ కార్డులు, జన్మస్థాన సర్టిఫికెట్లు తయారు చేయడంలో పాల్గొన్నట్లు ఒప్పుకున్నారు. ఈ చర్యకు ప్రేరణగా ఉత్తరప్రదేశ్ యువకుడు నకిలీ కమ్యూనిటీ సర్టిఫికెట్ల ద్వారా ఈచోడ మండలంలో తన జన్మ స్థానం వాదించి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) ఉద్యోగం పొందిన గత కేసు ఉన్నదని చెప్పారు.మూడవ నిందితుడు గజనంద్, కరీం, ఫరీద్ పై అవాంఛనీయ కార్యకలాపాలు బయటపెట్టాలంటూ బెదిరించి రూ.20,000 రూపాయలు పొందినట్లు ఒప్పుకున్నాడు.

# పసుపు బోర్డు కార్యాలయం ఎన్ని సార్లు ప్రారంభిస్తారు: మొహమ్మద్ అలీ షబ్బీర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

పసుపు బోర్డు కార్యాలయం ఎన్ని సార్లు ప్రారంభిస్తారని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ప్రశ్నించారు. ఆయన నిజామాబాద్ పట్టణం కంఠేశ్వర్ బైపాస్ వద్ద దివంగత మాజీ మంత్రి డి.శ్రీనివాస్ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడారు. రాష్ట్రానికి జిల్లాకు డి.శ్రీనివాస్ అందించిన సేవలు మరువలేనివి. డి ఎస్ కాంగ్రెస్ వాది.కాంగ్రెస్ పార్టీలో పుట్టారు. కాంగ్రెస్ పార్టీలో చనిపోయారు. అమిత్ షాతో విగ్రహ అవిష్కరణ చేసి ఆయన ఆత్మకు క్షోభ పెట్టారు. డి.ఎస్. బీజేపీ లోకి వెళ్ళలేదు. కానీ డి.ఎస్. కు బీజేపీ రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారు. అమిత్ షా నిజామాబాద్ వచ్చి అబద్దాలు చెప్పారు.బీజేపీయేతర రాష్ట్రాల పై అవినీతి ఆరోపణలు చేయడం అమిత్ షా కు అలవాటు. అధికారం చేతిలో ఉన్నా, బిఆర్ఎస్ అవినీతి పై 10 ఏళ్లుగా ఎందుకు చర్యలు తీసుకోలేదు. రాజకీయ ఆరోపణలు తప్ప తెలంగాణకు బీజేపీ చేసిందేమీ లేదు. దమ్ముంటే పసుపుకు 15 వేలు మద్దతు ధర ప్రకటించాలి. స్థానిక సంస్థల ఎన్నికలకు సాంకేతిక సమస్యలు ఉన్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలకు వెళ్తాం. కిషన్ రెడ్డి తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు తేలేదు,మీ. కేంద్ర మంత్రులు గాలికి తిరుగుతున్నారు. గాలి మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు.



# డ్రాపౌట్ లు ఎక్కువగా ఉన్న బడులపై ప్రత్యేక దృష్టి సారించాలి - కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**



డ్రాపౌట్ లు ఎక్కువగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి విద్యా శాఖ అధికారులకు సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అన్ని సర్కారు బడులలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా చొరవ చూపాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ సోమవారం మండల విద్యా శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. జూన్ 06 నుండి 12 వరకు నిర్వహించిన బడిబాట సందర్భంగా నూతనంగా నమోదైన ప్రవేశాల గురించి ఒక్కో మండలం వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల పాటు విద్యార్థులు ప్రవేశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ప్రభుత్వ బడులలో మెరుగుపడిన మౌలిక సదుపాయాలు, ఉత్తీర్ణత, భర్తీ అయిన టీచర్ల ఖాళీలు, నాణ్యమైన విద్యా బోధన, ఉచితంగా యూనిఫామ్ లు, టెక్స్ట్ బుక్కులు, నోట్ బుక్కులు సమకూరుస్తున్న విషయాల గురించి ఇంటింటికి వెళ్లి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వివరిస్తూ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించేలా కృషి చేయాలన్నారు. కాగా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయించాలని, ఈ పనులకు నిధులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అవసరమైన బడులలో కిచెన్ షెడ్ లు వంటి వాటి నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులలో చేరని వారిని గుర్తిస్తూ, ఒక్కో విద్యార్థి వారీగా పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ జరిగాయని, నోట్ బుక్కులు కూడా 80 శాతం వరకు పంపిణీ అయ్యాయని మిగతా వాటిని కూడా జిల్లాకు కేటాయించిన వెంటనే విద్యార్థులకు ఆయా పాఠశాలల వారీగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక జత ఏకరూప దుస్తులు ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులకు అందించామని, రెండవ జత యూనిఫామ్ లను మహిళా స్వయం సహాయక సంఘాలు త్వరగా కుట్టించి ఇచ్చేలా కృషి చేయాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఈఓ అశోక్, ఎంఈఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ పట్టణ పివిఆర్ కాంగ్రెస్ భవనంలో సోమవారము నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని మాల మహానాడు డివిజన్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాల్లో మాలలకు పెద్దపీట వెయ్యాలని, సహాయ, సహకారం అందించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాల సామాజిక వర్గానికి పెద్ద మొత్తంలో టికెట్లు ఇచ్చి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మాదరి రాజన్న, ప్రధాన కార్యదర్శి మూగ ప్రభాకర్, ట్రెజరర్ పులి గంగాధర్, రాష్ట్ర అధ్యక్షుడు అంగడి ప్రదీప్, జిల్లా ఉపాధ్యక్షులు టీచర్ భోజన్న, కోటేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి శెట్టిపల్లి నారాయణ, కార్యదర్శులు, జక్కుల శ్రీనివాస్, చిటిమల నాగేష్, పింజ రవి, కౌన్సిలర్ కొంతం మురళి, కొంతం పూర్ణ, నట రాజ్ పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ జూన్ 30 బజార్ హత్నూర్ బోథ్**

దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. సోనాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116/- చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గలా ఒక విజన్ ఉన్న నాయకుడు ఉంటే ఇలాంటి పథకాలు సాధ్యమని ఎవరు అడగకపోయిన పేదింటి బిడ్డ పెళ్లి గురించి ఆలోచించి పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సోనాల ప్రధాన రోడ్లు బురద మాయం నడక నరకయాతన

**సమయజ్యోతి న్యూస్ జూన్ 30 బజార్ హత్నూర్ బోథ్**

సోనాల మండల కేంద్రంలో ప్రధాన రహదారులు వర్షానికి బురద మయంగా మారిపోయి వాహనదారులు వెళ్లలేని స్థితిలో ఉన్నాయి ప్రజలు విద్యార్థులుకు అడుగు తీసి అడుగు వేయలేని విధంగా రోడ్డు మొత్తం బురద ఉంది సంబంధించిన అధికారులు స్పందించి మోరం లేదా సీ సీ రోడ్డు నిర్మించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడగలరు అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



# హెచ్ఎం పదవి విరమణ గ్రామస్తుల సన్మానం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము ఆవునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారము పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్ తోపాటు ఆయన సతీమణిని గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు అపూర్వ సత్కారం చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో 30 సంవత్సరాల 15 రోజుల పదవీకాలంలో విద్యార్థులకు విద్యాస్ఫూర్తిగా విద్య బోధన అందేలా కృషి చేశారని పేర్కొన్నారు. విద్యాబోధనతోపాటు పాఠశాలల అభివృద్ధికి చొరవ తీసుకుని ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయనను బిజెపి మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ సన్మానించారు. ఉపాధ్యాయులు శారద, పరుశరాములు, లక్ష్మీనారాయణ, గణేష్, విశ్వనాథ్, కె.కవిత, మనోహర్, సువర్ణ, టి.కవిత, పద్మలత, ప్రభాకర్, దీప్తి, శ్రీలత పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ డే.. ఫిర్యాదుల్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూన్ 30.**

జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.



## ఎస్సై పదవీ విరమణ..సన్మానించిన ఎస్పీ డా.జి.జానకి షర్మిల

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూ॥ జూన్ 30.

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం బైంసా టౌన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న యండి.గౌస్ పదవి విరమణ సందర్భంగా డా: జి.జానకి షర్మిల ఐపీఎస్ వారిని సన్మానించారు. పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు అంకిత భావం తో పని చేసి అహర్నిశలు శ్రమించి, సేవలు అందించి, పదవి విరమణ చేయడం అభినందనీయ మన్నారు.వారి అశేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా,ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఐపిఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి (అడ్మిన్), నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, ఏవో యూనస్ అలీ, మీర్ విరాసత్ అలీ, ఆర్ ఐ లు రామ్ నిరంజన్ రావ్, శేఖర్, రమేష్, రామకృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోండి
## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, జూన్ 30.

ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించాలంటూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె స్వయంగా పాల్గొని ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి వెంటనే పరిష్కార మార్గాలు చేపట్టాలని ఆదేశించారు. వానాకాలం నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పనుల్లో నిర్లక్ష్యం జరుగకూడదని స్పష్టం చేశారు. వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలంటే అన్ని శాఖలు లక్ష్యంగా నిర్దేశించిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు అన్ని శాఖలూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) గోడ ప్రతిని కలెక్టర్ ఆవిష్కరించారు. డీట్ యాప్ ద్వారా యువత ఉపాధి అవకాశాల సమాచారం పొందవచ్చని, విద్యార్హతలు, నైపుణ్యాలు నమోదు చేసుకుంటే, కంపెనీల నుంచి అవకాశాలు పొందగలుగుతారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 157 దరఖాస్తుల రాక

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ప్రజావాణిలో వచ్చే అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి.. వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సోమవారం 157 అర్జీలు స్వీకరించారు.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రెవెన్యూ ఉద్యోగి పదవీ విరమణ కలెక్టర్ సన్మానం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. రొడ్డ కుమారస్వామి సేవలు మరువలేనివని కొనియాడారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యకుడు, జమేదార్ రొడ్డ కుమారస్వామి ఉద్యోగ విరమణ సందర్భంగా రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ లో సోమవారం కలెక్టర్ సన్మానించారు. రొడ్డ కుమారస్వామి రెవెన్యూ శాఖలో దాదాపు 32 ఏండ్లు సేవలు అందించారు. జిల్లాకు ఫిబ్రవరి 2021 బదిలీపై వచ్చి, జమేదార్ గా సేవలు అందిస్తున్నారు. అనంతరం వారిని మెమెంటో, శాలువాలతో సన్మానించి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి డిఆర్డిఓ శేషాద్రి ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రైవేటు విద్యాసంస్థల్లో పాత్రికేయుల పిల్లలకు ఉచిత విద్యాబోధన అందించాలి: కలెక్టర్ కు లాయక్ పాషా వినతి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సమాచార వారధిగా గురుతర బాధ్యతలను నిర్వహిస్తున్న పాత్రికేయుల పిల్లలకు, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉచిత బోధన అందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా, సోమవారము కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారము కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి కలెక్టర్, ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామాల గట్టు సీనియర్ పాత్రికేయులు గడదాసు ప్రసాద్, కొలిపాక నర్సయ్య, సయ్యద్ అలీ, జితేందర్ రావు, లింగం గోపి, కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా రమేష్, రాజశేఖర్,సాగర్, షేక్ రియాజ్, విష్ణు గంగాధర్,దుబ్బాక రాజు, మదు సాగర్, దేవేందర్, దేవరాజు, అనిల్ రావు, అజారొద్దీన్ పాల్గొన్నారు.



## ఎస్బీఐ 70వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలు

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూన్ 30

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) స్థాపించబడిన తేది జూలై 1, 1955 నుంచి రేపటితో 70వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లాలోని మొత్తం 19 ఎస్బీఐ శాఖల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ప్రారంభమైన సంస్థ, 1955 జూలై 1న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా రూపాంతరం చెంది, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 22,970 శాఖలతో విస్తరించి, దేశంలోనే అతిపెద్ద బ్యాంకుగా ఎదిగిందని వివరించారు. వినియోగదారులకు సురక్షితంగా, వేగవంతంగా, విశ్వసనీయ సేవలు అందించడమే తమ లక్ష్యమని, ప్యూర్ బ్యాంకింగ్, నథింగ్ ఎల్స్ అనే నినాదంతో బ్యాంక్ ముందుకు సాగుతోందని అన్నారు.వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, అనాథాశ్రమాలకు అవసరమైన వస్తు సామగ్రి పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు అవసరమైన సామగ్రి అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రామ్ గోపాల్ పేర్కొన్నారు.



## ప్రమాదం జరిగిన కుటుంబాలని ఆదుకుంటాం -ఎమ్మెల్సీ అంజిరెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

ప్రమాదం జరిగిన కుటుంబాల ను ఆదుకుంటామని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పాశంమైలారం పారిశ్రామిక ప్రాంతంలో ప్రైవేటు కంపెనీలో సోమవారం జరిగిన ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజి రెడ్డి ప్రఘాడ సానుభూతి తెలిపారు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తో కలిసి ప్రమాద స్థలాన్ని ఆయన పరిశీలించారు ఉదయం నుండి ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తూ కేంద్రమంత్రి మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి తో మాట్లాడి ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు రెండు లక్షల ఎక్స్గ్రేషియా మరియు ప్రమాదంలో గాయపడిన వారికి 50 వేల రూపాయలు అందే విధంగా చర్యలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్డెంట్ మరియు కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు



# పదవీ విరమణ చేసిన సందర్భంగా జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ కు ఘనంగా వీడ్కోలు పలికిన దక్షిణ మధ్య రైల్వే రక్షణ దళం

**హైదరాబాద్, జూన్ 30, 2025:సమయజ్యోతి**

జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ జూన్ 30, 2025న పదవీ విరమణ చేసిన సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే రక్షణ దళం ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేసింది. దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో అత్యంత ఎక్కువ కాలం పనిచేసిన జనరల్ మేనేజర్‌గా శ్రీ జైన్ గౌరవించబడ్డారు . వారి ముందుచూపు గల నాయకత్వం, స్థిరమైన పాలన మరియు రైల్వే కార్యకలాపాలు, ప్రయాణీకుల భద్రత మరియు భద్రతను మెరుగుపరచడంలో లోతైన నిబద్ధతకు ప్రసిద్ధి చెందారు.

దక్షిణ మధ్య రైల్వే ఆయన అత్యుత్తమ సేవలందించిన కాలంలో, భద్రతను మెరుగుపరచడంలో, భద్రతా వ్యవస్థలను నవీకరించడంలో మరియు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో గొప్ప పురోగతిని సాధించింది. ఆయన ఇచ్చిన బలమైన మద్దతు ఆర్.పి.ఎఫ్ ప్రయాణీకులకు మరియు రైల్వే నెట్‌వర్క్‌కు వేగవంతమైన, సమర్థవంతమైన మరియు ఆధునిక భద్రతా సేవలను అందించే సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడింది.

**ఆయన పదవీకాలంలో సాధించిన ప్రధాన విజయాలు :**

• ఆర్‌పిఎఫ్ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం : ఆర్‌పిఎఫ్ పోస్టులు, సిబ్బంది బ్యారక్‌లు, శిక్షణా కేంద్రాలు మరియు పని సౌకర్యాలను మెరుగుపరచడానికి నిధుల కేటాయింపు తద్వారా మెరుగైన సామర్థ్యం మరియు సిబ్బంది సంక్షేమానికి దారితీస్తుంది.

• అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం : సి.సి.టీ.వి కెమెరాలు, డ్రోన్‌లు మరియు శరీరానికి ధరించే కెమెరాల కోసం మంజూరు చేయబడిన నిధులు, నిఘా, నేరాల నివారణ మరియు అత్యవసర ప్రతిస్పందనను మెరుగుపరచడం.

• అమృత్ భారత్ పథకంలో భాగంగా బలమైన స్టేషన్ భద్రత : శ్రీ అరుణ్ కుమార్ జైన్ మార్గదర్శకత్వంలో , అమృత్ భారత్ స్టేషన్ పునరాభివృద్ధి పథకంలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేయబడినాయి . ఇందులో హై-డెఫినిషన్ సి.సి.టీ వి నిఘా నెట్‌వర్క్‌లు, ఆధునిక కంట్రోల్ రూమ్‌లు మరియు ప్రయాణీకుల కదలికలను మరియు స్టేషన్ కార్యకలాపాలను 24 గంటలూ పర్యవేక్షించడానికి కమాండ్ సెంటర్‌లు వంటి అత్యాధునిక భద్రతా వ్యవస్థల ఏర్పాటు కూడా ఉంది.

• ప్రణాళికాబద్ధమైన ప్రయాణీకుల భద్రత: శిక్షణ పొందిన సిబ్బంది, ఆధునిక సాంకేతికత మరియు స్మార్ట్ పోలీసింగ్ పద్ధతులను కలపడం ద్వారా బాగా ప్రణాళికాబద్ధమైన భద్రతా వ్యవస్థను అభివృద్ధి చేశారు. ఈ విధానం ప్రయాణీకులను మరియు రైల్వే ఆస్తిని ఎల్లప్పుడూ సురక్షి తంగా ఉంచడానికి సహాయపడింది.

• మహిళలు మరియు పిల్లలకు మద్దతు: శ్రీ అరుణ్ కుమార్ జైన్ నాయకత్వంలో, మహిళలు మరియు పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మహిళా ప్రయాణీకులను రక్షించడానికి అంకితమైన ప్రత్యేకంగా శిక్షణ పొందిన యూనిట్లు, ఆర్.పి.ఎఫ్ శక్తి బృందాలు, మరింత మంది సిబ్బంది, మెరుగైన శిక్షణ మరియు స్థానిక అధికారులతో మెరుగైన సమన్వయంతో బలోపేతం చేయబడ్డాయి. వేధింపులను నివారించడానికి మరియు మహిళలకు సురక్షితమైన ప్రయాణ అనుభవాన్ని నిర్ధారించడానికి ఈ బృందాలు రైళ్లు మరియు స్టేషన్లలో గస్తీ తిరిగాయి.

• పిల్లల రక్షణ మరియు రక్షణ చర్యలు: అత్యంత దుర్బల వర్గాలకు భద్రత కల్పించడం : ముఖ్యంగా తప్పిపోయిన, వదిలివేయబడిన లేదా అక్రమ రవాణా బాధితులు వంటి దుర్బల పరిస్థితుల్లో కనుగొనబడిన పిల్లలను రక్షించడానికి మరియు సంరక్షించడానికి బలమైన ప్రయత్నాలు జరిగాయి. ఈ పిల్లలను గుర్తించడానికి, రక్షించడానికి మరియు పునరావాసం కల్పించడానికి ఆర్.పి.ఎఫ్ పిల్లల సంక్షేమ సంస్థలు మరియు ప్రభుత్వ సంస్థలతో కలిసి పనిచేసింది. ఈ కార్యక్రమాలు భద్రతకు మానవీయ మరియు బాధ్యతాయుతమైన విధానాన్ని ప్రతిబింబిస్తూ , సమాజంలోని అత్యంత సున్నితమైన వర్గాల రక్షణను నిర్ధారిస్తాయి.

ఆయన అందించిన విలువైన మద్దతు, చైతన్యవంతమైన నాయకత్వం మరియు మార్గదర్శకత్వానికి గౌరవం మరియు కృతజ్ఞతగా రైల్వే రక్షణ దళం జూన్ 30, 2025న హైదరాబాద్‌లోని మౌలా అలీలోని ఆర్‌పిఎఫ్ శిక్షణా కేంద్రంలో ప్రత్యేక వీడ్కోలు పరేడ్‌ను నిర్వహించింది .

అరుణ్ కుమార్ జైన్ తన వీడ్కోలు ప్రసంగంలో, ప్రయాణీకులను రక్షించడంలో మరియు జాతీయ భద్రతను కాపాడడంలో ఆర్.పి.ఎఫ్ యొక్క అసాధారణమైన పనితీరుకు ఆయన తీవ్ర ప్రశంసలు తెలిపారు. ముఖ్యంగా దాని పోలీసింగ్ విధులతో పాటు, ఆపదలో ఉన్న పిల్లలను రక్షించడంలో ఆర్.పి.ఎఫ్ యొక్క మానవీయ విధానాన్ని ఆయన ప్రశంసించారు. నిర్భయ నిధి కింద, 72 స్టేషన్లలో సి.సి.టీ.వి ఏర్పాటు పూర్తయ్యాయని మరియు మిగిలిన ప్రధాన స్టేషన్లలో పని 2-3 నెలల్లో పూర్తవుతుందని ఆయన తెలియజేశారు. అక్రమ రవాణాకు గురైన 81 మంది పిల్లలను రక్షించడంలో మరియు సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను తిరిగి పొందడంలో సైబర్ సెల్ గణనీయమైన పాత్ర పోషించిందని ఆయన ప్రశంసించారు. యాత్రి సురక్ష (1104 మంది నేరస్థులు అరెస్టు ద్వారా 8.02 కోట్ల విలువైన ఆస్తి రికవరీ), నాన్హే ఫరిష్టే (3435 మంది పిల్లలను రక్షించారు), ఆహాత్ (552 మంది అక్రమ రవాణాదారుల నుండి 1161 మంది బాధితులను రక్షించారు), మరియు నార్కోస్ (381 మంది నేరస్థులను అరెస్టు చేసి 6,778 కిలోల గంజాయి స్వాధీనంచేశారు) మొదలైన ఆపరేషన్లు చేపట్టారు . "మేరీ సహేలి " బృందాల చొరవ , మహిళల నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు " రుద్రమ్మ " మరియు " నాగమ్మ "లను మోహరించడం మరియు కొత్తగా సేకరించిన వాహనాలతో మానవ అక్రమ రవాణా నిరోధక యూనిట్లను (అ.ఎచ్.టి.యూలు) బలోపేతం చేయడం వంటి వాటిని కూడా ఆయన ప్రశంసించారు.

తన ప్రసంగాన్ని ముగిస్తూ శ్రీ జైన్, మౌలా అలీలోని ఆర్‌పిఎఫ్ శిక్షణా కేంద్రాన్ని సైబర్ నేరాల దర్యాప్తు కేంద్రంగా గుర్తించడం పట్ల గర్వంగా ఉందని మరియు మొత్తం ఆర్‌పిఎఫ్ సిబ్బందికి వారి అచంచల అంకితభావం మరియు వృత్తిపరమైన నైపుణ్యానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

తన ప్రసంగంలో, ఐజి-కమ్-పిసిఎస్‌సి/ఆర్‌పిఎఫ్ శ్రీమతి అరోమా సింగ్ ఠాకూర్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎకె జైన్ పదవీ విరమణ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక వీడ్కోలు పలికారు. ఆయన దార్శనిక నాయకత్వాన్ని, కరుణా స్వభావాన్ని, ఆర్‌పిఎఫ్‌కు అవిశ్రాంత మద్దతును ఆమె ప్రశంసించారు. ఆయన మార్గదర్శకత్వం వల్లే 2023లో జరిగిన ఆల్ ఇండియా ఆర్‌పిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం పరేడ్ విజయవంతంగా నిర్వహించడం, మూడు ఆర్థిక సంవత్సరాల్లో ? 100 కోట్లకు పైగా మంజూరు చేయబడిన ప్రధాన మౌలిక సదుపాయాల అభివృద్ధి, సిజిఎ కేసుల పరిష్కారం మరియు వైద్యపరంగా వర్గీకరించబడిన సిబ్బందిని చేర్చుకోవడం వంటి కీలక సంక్షేమ చర్యలు వంటి మైలురాయి విజయాలు సాధ్యమయ్యాయని



ఆమె హైలైట్ చేశారు. ఆధునిక పరికరాలను మంజూరు చేయడం, ఆర్‌పిఎస్‌ఎఫ్ విస్తరణను నిర్ధారించడం మరియు క్రమం తప్పకుండా భద్రతా సమీక్షల ద్వారా ప్రయాణీకుల భద్రతను ప్రోత్సహించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కూడా ఆమె గుర్తించారు. మొత్తం ఆర్‌పిఎఫ్ సిబ్బంది తరపున శ్రీమతి ఠాకూర్ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు మరియు ఆయనకు సంతోషకరమైన మరియు సంతృప్తికరమైన పదవీ విరమణ జీవితాన్ని ఆకాంక్షించారు.

డిఐజి/సిఎస్సి ఆర్పిఎఫ్, శ్రీ ఎండి. షాదన్ జెబ్ ఖాన్ హృదయపూర్వక ధన్యవాదాలతో వీడ్కోలు కార్యక్రమం ముగిసింది.

ఈ కార్యక్రమంలో రైల్వే విభాగాల ప్రధాన అధిపతులు, డి.ఆర్.ఎం /హైదరాబాద్, డి.ఆర్.ఎం /సికింద్రాబాద్ మరియు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. జోన్వ్యాప్తంగానున్న ఆర్.పి.ఎఫ్ సిబ్బంది ఈ భావోద్వేగ మరియు చిరస్మరణీయ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు. కవాతు తర్వాత ఆర్.పి.ఎఫ్ సిబ్బంది కమాండో నైపుణ్యాలు, చురుకుదనం, సమన్వయం మరియు దేశభక్తిని ప్రదర్శించే విభిన్న ప్రదర్శనలు ఇచ్చారు. మహిళా కమాండోల ప్రదర్శన మరియు రెండు దేశభక్తి మరియు భక్తి నృత్య నాటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఆర్‌పిఎఫ్ కుటుంభమంతా శ్రీ అరుణ్ కుమార్ జైన్ కు సంతోషకరమైన, ఆరోగ్యకరమైన మరియు ప్రశాంతమైన పదవీ విరమణ జీవితాన్ని కోరుకుంటునది. ఆయన నాయకత్వం దక్షిణ మధ్య రైల్వేను సురక్షితంగా, బలంగా మరియు మరింత సురక్షితంగా మార్చడంలో శాశ్వత వారసత్వాన్ని మిగిల్చింది.








# రైతులందరికీ కిసాన్ పథకం

## ఆత్మహత్యల నిరోధనానికి చర్యలు

**న్యూఢిల్లీ,సమయజ్యోతి:**

దేశంలో 90 కోట్లకు మించి రైతు కుటుంబాలు వున్నట్లుగా ఓ అంచనా ఉంది. ప్రధాని కిసాన్ పథకం కింద ఏడాదికి మూడు సమాన వాయిదాల్లో రూ. 6000 నగదు ఇచ్చే పథకం అమలు చేస్తున్నారు. అయితే కేవలం 10.74 కోట్ల కుటుంబాలకే ఇది అందుతున్నట్లుగా తెలుస్తోంది. అంటే కేవలం 10 శాతం రైతు కుటుంబాలే ఈ కనీస లబ్దిని పొందుతున్నాయి. 2016లో ప్రారంభించిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం పరిమిత సంఖ్యలోని రైతులకే వర్తిస్తున్నది. రైతుల కోసం ఉద్దేశించిన 17 పథకాలకు 202021 ఆర్థిక సంవత్సరంలో రూ. 17,540 కోట్లు కేటాయించగా, అందులో రూ. 5,787 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంటే మొత్తం బడ్జెట్ కేటాయింపులో 33శాతం మాత్రమే ఖర్చు అయింది. ఇందులో మూడు పథకాల కింద ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదని సమాచారం. రైతు సంక్షేమం కోసం ఆచరణలో ఇంత తక్కువ స్థాయి కృషి జరుగుతున్నప్పుడు వారి ఆదాయం ఏ విధంగా రెట్టింపు అవుతుందో అర్థం కాని విషయం. 2019లో దేశ వ్యాప్తంగా కనీసం 5,957 మంది రైతులు ఆత్మహత్య చేసుకొన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. రోజుకి సగటున 16 మంది రైతులు ప్రాణత్యాగం చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2014 నుంచి 2020 వరకు గల ఆరు సంవత్సరాల్లో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా జరిగినట్టు వెల్లడైంది.దీనిపై కారాణాలు వెతికి ఆత్మహత్యలను నిర్మూలించే చర్యలకు ఉపక్రమించడం లేదు. దీంతో వ్యవసాయంలో కాలం కలసిరాకనో..పంటలు పండినా మద్దతుధరలు లేకనో..చేసిన అప్పులు తీర్చలేక రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. వీటిపై తక్షణం దృష్టి సారించాల్సి ఉంది.

# ఉమ్మడి పౌరస్మృతిపై కానరాని కదలిక

## ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చిస్తారా

## మరోమారు ప్రజల్లో మొదలైన చర్చ

**న్యూఢిల్లీ,సమయజ్యోతి:**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును తీసుకుని రాగలదా అన్నచర్చ సాగుతోంది. దీనిపై ఏకాభిప్రాయం మాత్రం రాదని విపక్షాల తీరును బట్టి తెలుస్తోంది. విపక్షాలు కూడా ఈ విషయంలో తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నాయి. అనంతరం దీనిని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదించడం ద్వారా ముందుకు తీసుకుని రావాన్న ప్రయత్నాలు సాగడం లేదు. ఇప్పటికే దీనిపై అనేక రాజకీయ పక్షాలు విమర్శల దాడిని పెంచాయి. అయితే గత సార్వత్రిక ఎన్నికలకు ముందే దీనిని తీసుకుని వస్తారని అనుకున్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలైలో ప్రారంభం కాబోతున్నాయి. ఉమ్మడి పౌరస్మృతి బిల్లును ఈ సమావేశాల్లోనే పార్లమెంటుకు సమర్పించి, అనంతరం దానిని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదించే అవకాశం ఉందని అంటున్నారు. సిబ్బంది, ప్రజా సమస్యలు, న్యాయ వ్యవస్థకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం షెడ్యూలు ప్రకారం, లా కమిషన్, లీగల్ అ÷ర్స్, న్యాయ మంత్రిత్వ శాఖలలోని లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్స్ ప్రతినిధుల అభిప్రాయాలను స్వీకరిస్తుంది. దేశంలోని అన్ని వర్గాలవారికి, ప్రతి ఒక్కరికీ ఒకే చట్టం అమలు కావాలని గతంలో మోడీ పదేపదే చెప్పారు. ఈ సున్నితమైన అంశంపై ముస్లింలను కొందరు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. యూసీసీని తీసుకురావాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న వారు మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నారన్నారు. ఒక దేశం రెండు రకాల వ్యవస్థలను ఎలా అమలు చేయగలదని ప్రశ్నించారు. బీజేపీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల్లో యూసీసీ కూడా ఉన్న సంగతి తెలిసిందే. భారత రాజ్యాంగంలోని అధికరణ 44 కూడా ఉమ్మడి పౌర స్మృతిని తీసుకురావాలని చెప్తోంది. మోదీ వ్యాఖ్యలతో గత రెండుమూడేళ్లుగా యూసీసీపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.కాంగ్రెస్ సహా కొన్ని ప్రతిపక్ష పార్టీలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, మణిపూర్ హింసాకాండ వంటి సమస్యలు ఉన్నాయని, ఈ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే మోదీ యూసీసీ అంశాన్ని లేవనెత్తుతున్నారని దుయ్యబడుతున్నాయి. ఉమ్మడి పౌర స్మృతి అమల్లోకి వస్తే వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం వంటి అంశాల్లో దేశంలోని ప్రజలందరికీ ఒకే రకమైన నిబంధనలు వర్తిస్తాయి. ప్రస్తుతం హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు, సిక్కులకు వేర్వేరు వ్యక్తిగత చట్టాలు అమలవుతున్నాయి. హిందూ చట్టాల ప్రకారం తల్లిదండ్రుల ఆస్తిలో వారసత్వ హక్కులు పురుషులతో సమానంగా మహిళలకు కూడా ఉన్నాయి. క్రైస్తవులకు వర్తించే చట్టం ప్రకారం క్రైస్తవ మహిళలకు ముందుగా నిర్ణయించిన వాటా మాత్రమే లభిస్తుంది. పిల్లలు, ఇతర బంధువులు ఉండటాన్ని బట్టి ఈ వాటా ఉంటుంది. పారశీక మతానికి చెందిన మహిళ తన భర్త మరణించినట్లయితే, తన పిల్లలతో సమాన వాటాను పొందవచ్చు. ముస్లిం మహిళలకు తమ తండ్రి ఆస్తిలో పురుషులకు లభించే వాటాలో సగం లభిస్తుంది. అంతేకుండా చట్టాలు సమానంగా ఉంటాయి. అయితే దీనిని తీసుకుని రావడం ఎంతవరకు విజయం సాధిస్తుందన్నదే ప్రశ్న.

# అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

## ఒకరు మృతి..పలువురికి గాయాలు

## శంషాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో

## వరుసగా గుద్దుకున్న పదికార్లు

**హైదరాబాద్,జూన్26సమయజ్యోతి:**

నగరంలోని బాలానగర్‌లో కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడిని ముస్తాక్(19)గా గుర్తించారు. మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇదిలావుంటే శంషాబాద్ పరిధిలో ఓఆర్ఆర్ పై రోడ్డు ప్రమాదం జరిగింది. 10 కార్లు వరుసగా ఒకదానినొకటి ఢీకొన్నాయి. ఆదివారం అర్ధరాత్రి చెన్నమ్మ హోటల్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కార్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అందులోని ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఓ కారు డ్రైవర్ మితిమీరిన వేగంతో వెళ్లి ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. దీంతో దాని వెనుక వస్తున్న 10 కార్లు వరుసగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంతో 2 కి.మీ మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

# సున్నం చెరువులో ఆక్రమణల తొలగించిన హైడ్రా

**హైదరాబాద్,జూన్26సమయజ్యోతి:**

హైదరాబాద్ నగర పరిధి మాదాపూర్‌లోని సున్నం చెరువులో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 32 ఎకరాల విస్తీర్ణంలోని సున్నం చెరువులో భారీగా ఆక్రమణలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన గుడిసెలను కూల్చేశారు. చెరువు సమీపంలో అక్రమంగా వేసిన బోరు మోటార్లను తొలగించారు. ఇక్కడ ఏళ్ల తరబడి అక్రమ నీటి వ్యాపారం సాగుతోంది. చెరువు పరిధిలోని భూగర్భ జలాలను వినియోగించొద్దని హైడ్రా సూచించింది. అక్రమంగా నీటిని తరలిస్తున్న పలు వాటర్ ట్యాంకర్లను సీజ్ చేసింది. రూ.10 కోట్లతో సున్నం చెరువును
హైడ్రా అభివృద్ధి చేస్తోంది.

# పార్టీ అధ్యక్ష పదవి ఎంపికవేళ

## బిజెపికి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా

## కిషన్ రెడ్డిని కలిసి రాజీనామా లేఖ అందచేత

## మీకో దండం...మీ పార్టీకో దండం అంటూ వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్ 30సమయజ్యోతి:

పార్టీపై గతకొంతకాలంగా బహిరంగ విమర్శలు చేస్తూ..పార్టీ విధానాలను తప్పుపడుతూ వచ్చిన ఎమ్మెల్యే రాజాసింగ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే.. తనను అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు. కిషన్ రెడ్డికి లిఖిత పూర్వకంగానే లేఖ రాసినట్లు తెలిపారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కిషన్ రెడ్డికి చెప్పి.. లేఖ రాశానన్నారు. ఎమ్మెల్యేగా డిస్ క్వాలీఫై చేసేలా అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ పంపమని ఆయనతో పేర్కొన్నట్లు చెప్పారు. 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానన్నారు. తాను టెర్రరిస్టుల హిట్ లిస్ట్‌లో ఉన్నానని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్ద నాయకులు కోరుకుంటున్నారని వివరించారు. అందుకు ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. ఈ క్రమంలో రాజీనామా చేస్తూ..మీకో దండం.. మీ పార్టీకో దండమని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో వైపు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఇప్పటికే ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రామచందర్ రావు పేరును మంగళవారం ప్రకటించే అవకాశముంది. అదీకాక కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును ఎంపిక చేసినట్లు రాష్ట్ర నేతలకు ఈ సందర్భంగా అమిత్ షా సూచించినట్లు తెలుస్తోంది. ఆయన పేరును అధికారికంగా పార్టీ ఎన్నికల కమిటీ మంగళవారం ప్రకటించనుంది. ఇక మరో నామినేషన్ దాఖలైతే ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితి ఏర్పడేది. కానీ నామినేషన్ దాఖలు చేసేందుకు తన అనుచర గణంలో పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో బీజేపీకి రాజాసింగ్ గుడ్ బై చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వెయ్యనివ్వలేదని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి వస్తే.. తన మద్ధతుదారులను కొందరు బెదిరించారని, జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా బెదిరించారనర్నారు. పార్టీలో ఉంటారా? సస్పెండ్ చేయాలా? అని హెచ్చరించారని తెలిపారు. నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయనివ్వలేదన్నారు. నా నామినేషన్ పత్రంపై సంతకం చేసేందుకు పది మంది సిద్ధంగా ఉన్నారని.. కానీ, మద్దతుదారులను నామినేషన్‌పత్రంపై సంతకాలు



చేయనివ్వలేదని విమర్శించారు. నా విషయంలో లక్షలాది మంది కార్యకర్తలు బాధపడుతున్నారన్నారు. రామచందర్‌రావుకు అధ్యక్ష పదవి ఇవ్వడంపై కార్యకర్తల్లో అసంతృప్తి ఉందన్నారు. 2014 నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానన్నారు. బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలో ముందే డిసైడ్ చేశారని, అన్నారు. ఆ పార్టీకి రాజీనామా చేసిన హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకుండా ఉండేందుకు బీజేపీ నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు.ఇంకోవైపు ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు.పార్టీకి రాజీనామా చేయడంపై మరోసారి ఆలోచించాలంటూ రాజాసింగ్‌కు బండి సంజయ్ సూచించారు. అయితే పార్టీకి రాజీనామా నిర్ణయం జరిగిపోయిందంటూ స్పష్టం చేశారు. దీనిపై పునరాలోచన లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కుండ బద్దలు కొట్టారు.

# పాశమైలారం ఘటనలో 12కుచేరిన మృతుల సంఖ్య

## ప్రమాదంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం

## ప్రమాదఘటనపై మంత్రుల సమీక్ష

సంగారెడ్డి,జూన్ 30సమయజ్యోతి:

సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో మృతుల సంఖ్య 12కి చేరింది. మరో 30 మందికిపైగా గాయాలయ్యాయి. భవనం, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారిలో కంపెనీ వైఎస్ ప్రసిడెంట్ కూడా ఉన్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాద ధాటికి ఆయన కారు నుజ్జునుజ్జయింది. పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో పలువురికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిలో సంఘటన స్థలిలోనే ఐదుగురు మృతి చెందగా.. మరో 7 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీతావహంగా మారింది. సిగాచి ప్రమాద బాధితుల కోసం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రమాద బాధితుల వివరాల కోసం 08455276155ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని మంత్రి వివేక్ తెలిపారు. అధిక పని గంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమ ఘటన దురదృష్టకరమని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత అన్ని విభాగాల అధికారులు సత్వరమే స్పందించారని, ప్రమాదానికి గల కారణాలను ఇప్పుడే చెప్పలేమన్నారు. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నట్లు చెప్పారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేత

## సమాచార పౌర సంబంధాల శాఖది కీలక పాత్ర

## ప్రత్యేక కమిషనర్ సి హెచ్ ప్రియాంక

హైదరాబాద్,జూన్ 30సమయజ్యోతి:

ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సమాచార పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తుందని సమాచారశాఖ ప్రత్యేక కమిషనర్ సి హెచ్ ప్రియాంక అన్నారు. సమాచార శాఖ ప్రధాన కార్యాలయంలో పౌర సంబంధాల అధికారి గా విధులు నిర్వర్తిస్తున్న ముళ్ళపూడి శ్రీనివాస్ కుమార్ సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయంలో శ్రీనివాస్ కుమార్ ను కార్యాలయ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసేందుకు సమాచార శాఖ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సమాచార శాఖ కార్యాలయంలో ముళ్ళపూడి శ్రీనివాస్ కుమార్ తమ విధులను అంకితభావంతో సమర్థవంతంగా నిర్వర్తించారని ప్రియాంక ప్రశంసించారు. ఉద్యోగ విరమణ మరొక కొత్త జీవితం అని అన్నారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు వ్యక్తి గత జీవితాన్ని చాలా కోల్పోతామని, ఉద్యోగం విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలన్నారు. అనంతరం శ్రీనివాస్ కుమార్ కుటుంబ సభ్యులను ప్రత్యేక కమిషనర్ పరిచయం చేసుకున్నారు. ముళ్ళపూడి శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ తన 38 ఏండ్ల ఉద్యోగ జీవితం సంతృప్తిగా సాగిందన్నారు. అనేక పురస్కారాలు లభించాయన్నారు. చిత్తశుద్ధితో పని చేయడం వలన సమాచార శాఖ కు తాను చేసిన సేవల కంటే పొందినదే ఎక్కువ అని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, సంయుక్త సంచాలకులు కె.వెంకట రమణ, వెంకటేశ్వరావు, ఉప సంచాలకులు మధుసూధన్, వై వెంకటేశ్వర్లు, ప్రసాద్, హాష్మీ , సమాచార శాఖ అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ ఆత్మహత్యలో పూర్ణ ప్రమేయం లేదు

## పూర్ణచందర్ అమాయకుడని భార్య స్వప్న వ్యాఖ్య

హైదరాబాద్,జూన్ 30సమయజ్యోతి:

ప్రముఖ టీవీ చానల్ న్యూస్ యాంకర్ స్వేచ్ఛ వొటార్కర్ (40) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసులో నిందితుడు పూర్ణచందర్ భార్య స్వప్న తెరపైకి వచ్చారు. నా భర్త పూర్ణచందర్ నిర్దోషి, అమాయకుడని స్వప్న సంచలన వ్యాఖ్యలు చేశారు.పూర్ణ చందర్ ద్వారానే స్వేచ్ఛ తనకు పరిచయం అయిందన్నారు. అయితే, వారిద్దరి మధ్య సంబంధం గురించి ముందు తనకు తెలియదన్నారు. వారిద్దరి వ్యవహారం తెలిశాక పూర్ణను వదిలేశానని పేర్కొన్నారు.పూర్ణచందర్‌పై స్వేచ్ఛ కూతురు అరణ్య చేస్తున్న ఆరోపణలు అసత్యమని, అరణ్యను పూర్ణచందర్ సొంత కూతురిలా చూసుకున్నాడని స్వప్న వ్యాఖ్యానించారు. స్వేచ్ఛ నన్ను మానసికంగా టార్చర్ చేసిందని, స్వేచ్ఛ పూర్ణచందర్‌ను బ్లాక్‌మెయిల్ చేసిందని స్వప్న షాకింగ్ కామెంట్స్ చేశారు. నా పిల్లలను కూడా అమ్మా అని పిలవాలని భయపెట్టిందని స్వప్న వివరించారు. ఃాగా, స్వేచ్ఛ వోటార్కర్ ఆత్మహత్య కేసులో పూర్ణచందర్‌ను పోలీసులు నిన్న అరెస్ట్ చేశారు. అతడి వేధింపుల కారణంగానే తమ కూతురు మరణించినట్టు చిక్కడపల్లి పోలీసులకు స్వేచ్ఛ తండ్రి ఫిర్యాదు చేయడంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఈ నేపథ్యంలోనే నిందితుడు పూర్ణచందర్ రాసిన లేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. స్వేచ్ఛ, నేను స్నేహితులుగా ఉండేవాళ్లం. ఐదేళ్లుగా ఆమె మానసికంగా ఆందోళన చెందుతూ చికిత్స పొందుతుంది. ఇందుకు సంబంధించిన ఆధారాలు నా వద్ద ఉన్నాయి. స్వేచ్ఛ ఆత్మహత్యతో నాకు ఏలాంటి సంబంధం లేదని లేఖలో పూర్ణచందర్ పేర్కొన్నారు.

# పాశమైలారం ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యానికి ఆదేశం

హైదరాబాద్,జూన్26సమయజ్యోతి:

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో పేలుడు ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించిన వెంటనే వివరాలు ఆరా తీసారు. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడి పలువురు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పదిమిది మంది కార్మికులు మృతి చెందారు. ఘటనాస్థలంలో ఐదుగురు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. దీంతో క్షతగాత్రులకు సత్వర వైద్యం అందించాలని సిఎం ఆదేశించారు.

# కారులో ఇద్దరు యువకుల మృతదేహాలు

## మద్యం మత్తులో ఊపిరాడక

## చనిపోయారని అనుమానం

తిరుపతి,జూన్ 30సమయజ్యోతి:

తిరుపతిలో కారులో ఇద్దరు యువకుల మృతదేహాలు కలకలం రేపుతున్నాయి. తిరుచానూరు రంగనాథం వీధిలో ఓ కారులో ఇద్దరు యువకుల డెడ్ బాడీలు లభ్యమయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో కారులోనే నిద్రపోయిన ఇద్దరు యువకులు అందులోనే చనిపోయినట్లు తెలుస్తోంది. కారులో పెట్రోల్ లేకపోవడంతో పాటు ఇంజన్ ఆగిపోయిన కారణంగా ఊపరి ఆడకపోవడంతో ఆ ఇద్దరు చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతులు బుచ్చినాయుడు కండ్రిగ, గోవిందప్ప కండ్రిగ గ్రామనికి చెందిన తిరుణం దిలీప్, పిళ్ళారి వినాయకగా గుర్తించారు. తిరుచానూరులో కార్ స్టార్ట్ చేసి అందులో కూర్చొని మద్యం సేవించారు యువకులు. అతిగా మద్యం తాగడంతో ఇద్దరు యువకులు మత్తులోకి వెళ్లిపోయారు. వీరు మద్యం సేవించే సమయంలో కారును ఆన్‌లోనే ఉంచారు. దీంతో చాలా సేపు కార్‌ను ఆన్‌లోనే ఉంచడంతో అందులోని పెట్రోల్ అయిపోవడంతో కార్ ఇంజన్ ఆగిపోయింది. అయితే మత్తులో ఉండటంతో ఆ ఇద్దరికీ ఇవేమీ కూడా తెలియని పరిస్థితి. కారు డోర్లు లాక్ అయి ఉండటంతో ఊపిరి ఆడక ఇద్దరు యువకులు మృతి చెందినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఇద్దరి మృతిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే వీరి మృతిపై కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై తిరుచానూరు ఎస్సై సాయినాథ్ చౌదరి దర్యాప్తు చేపట్టారు.

# నేటినుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

## తత్కాల్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి

న్యూఢిల్లీ,జూన్ 30సమయజ్యోతి:

కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్‌బుకింగ్‌లో నిబంధనల అమలుపై రైల్వేబోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్ బుకింగ్‌లు అమలులోకి వస్తాయని తెలిపింది. జూలై 1నుంచి ఈ మార్పులు అమలు కానున్నాయని ఇప్పటికే ప్రకటించింది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేసిన రైల్వేశాఖ.. జులై 1 నుంచి అమలులోకి తీసుకుని రావాలంటూ అన్ని జోన్‌ల మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేసింది. దీంతో అర్ధరాత్రి 12గంటల నుంచి పెంచిన రైల్వే ఛార్జీలు అమలులోకి రానున్నాయి. సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500కి.మీ వరకు సాధారణ ఛార్జీలే ఉండనున్నాయి. 501 కి.మీ నుంచి 1500 కి.మీ వరకు టికెట్‌పై రూ.5; 201 కి.మీ నుంచి 2500 కి.మీ వరకు టికెట్‌పై రూ.10; 2501 నుంచి 3వేల కి.మీ వరకు టికెట్‌పై రూ.15 చొప్పున పెంచారు. ఆర్డినరీ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ టికెట్లపై కి.మీకు అరపైసా చొప్పున పెంచగా.. మెయిల్/ఎక్స్‌ప్రెస్ (నాన్ ఏసీ) రైళ్లలో టికెట్లపై నాన్ ఏసీ ఫస్ట్, సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్ టికెట్లపై కి.మీకు ఒక పైసా చొప్పున పెంచారు. అలాగే, అన్ని రకాల రైళ్లలో ఏసీ అన్ని తరగతులకు కి.మీకు 2పైసలు చొప్పున పెంచుతున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీల్లో మాత్రం మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసిన టికెట్లకు పెంచిన ఛార్జీలు అమలు కావని తెలిపింది.

# ఎస్ హెచ్ జీ సభ్యులకు బీమాతో ఆర్థిక భరోసా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

స్వయం సహాయక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం బీమా కల్పిస్తూ ఆర్థికంగా భరోసా కల్పిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలకు బీమా, సభ్యులకు ప్రమాద బీమా చెక్కులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్, అధికారులతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ముస్తాబాద్ మండలంలో 14 మందికి రూ. 14,96,457, తంగళ్ళపల్లి మండలంలో ఒకరికి రూ. 30 వేలు, గంభీరావుపేట మండలంలో 8 మందికి రూ.7,66,925, వీర్నపల్లి మండలంలో ఇద్దరికి రూ.2,67,434, ఎల్లారెడ్డిపేట మండలంలో 12 మందికి రూ.13,04,133 మొత్తం రూ. 38, 64,949 విలువైన చెక్కులు ఆయా స్వయం సహాయక సంఘాల బాద్యులకు అందజేశారు.

ఇద్దరికి ప్రమాద బీమా పంపిణీ

అలాగే ముస్తాబాద్ మండలంలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన ఇద్దరు సభ్యులు ప్రమాదవశాత్తూ మరణించగా, వారికి నామిని లకు రూ. 10 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల విలువైన చెక్కులు కలెక్టర్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# నేడు జూరాల ప్రాజెక్టుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా**

అమరచింత మండల పరిధి జూరాల ప్రాజెక్టుకు మంగళవారం ఉదయం 11 గంటలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీజూరాల ప్రాజెక్టు దగ్గరికి పరి శీలన నిమిత్తంవస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.ఎస్.గోపి జిల్లా కమిటీ సభ్యులు,బి.వెంకటేష్. ఆర్. ఎన్.రమేష్, ఎస్.అజయ్ లు తెలిపారు. ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల ను పరి శీలించిగేట్ల మరమ్మతులు సీల్టు తదితర విషయాలపైవాస్తవ పరిస్థితులను తెలుసుకొని ప్రభుత్వం పైఒత్తిడి పెంచి సమస్య పరిష్కారానికి ప్రయ త్నంచేయనున్నట్లు తెలిపారు. జాన్ వెస్లీ తో పాటు అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, సిపిఎంరాష్ట్ర కమిటీ సభ్యు లు ఆర్. శ్రీరామ్ నాయక్ వస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రకార్యదర్శి పర్యటనను విజయవం తంచేయాలని సీపీఎం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



# నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్-2025 పోస్టర్ ఆవిష్కరణ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

జిల్లాలో పర్యావరణ పరిరక్షణకై నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్-2025 పోస్టర్ను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సోమవారం ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా నీటి సంరక్షణ, చెట్లు నాటడం, తడి పొడిచెత్త వేరుచేయడం అనే అంశాల మీద అవగాహన కల్పించాలని క్విజ్ పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ జాతీయ హరిత దళం కోఆర్డినేటర్ పాముల దేవయ్య, జిల్లా క్రీడాల అధికారి రాందాస్ పాల్గొన్నారు.

“%నూా=ఞ - ఎ్రవ ఔఎ శీట ాఅటవ%” అనే నినాదంతో ఈ పోటీ %జీబశ్రీఎ% 1 నుంచి %ూబస్త్రబర్% 21, 2025 వరకు దేశవ్యాప్తంగా జరుగనుంది. ఆగస్టు 30న ఫలితాలు ప్రకటించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువత ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొనవచ్చని వారు సూచించారు.
ఈ పోటీని తెలంగాణ రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో, కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖల సహకారంతో నిర్వహిస్తున్నారు.
పోటీలో విద్యార్థులు మొక్కలు నాటడం, చెత్త వేరు చేయడం, నీటి సంరక్షణ వంటి అంశాల్లో పాల్గొనాల్సి ఉంటుంది. పోటీకి సంబంధించిన నమోదుకు, క్విజ్ పోటీకి సంబంధిత లింకులు కూడా విడుదల చేశారు. పోటీ గమ్యం: విద్యార్థుల్లో పర్యావరణంపై చైతన్యం కలిగించడమే.
గ్రూపులు: ఏ గ్రూప్: 1వ తరగతి - 5వ తరగతి
బి గ్రూప్: 6వ తరగతి - 8వ తరగతి
సి గ్రూప్: 9వ తరగతి - 12వ తరగతి
డి గ్రూప్: డిగ్రీ, పీజీ, రీసెర్చ్
ఈ గ్రూప్: ఇతరులు




# ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ పి.సాయి చైతన్య

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలని నిజామాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయంలో సోమవారము ఎస్పీ పి.సాయి చైతన్య, సంబంధిత అధికారులను ఆదేశించారు. 28 ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు.




# తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చదివిస్తూ ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు

## - నల్లే శివరాజ్ మండల విద్యాధికారి నిజాముద్దీన్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

మండలంలోని కున్సీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న అదే గ్రామానికి చెందిన నల్లే శివరాజ్ తన కుమారుడు నల్లే తరుణ్ 5వ తరగతి,కుమార్తె నల్లే భవ్య 2వ తరగతి ప్రైమరీ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులను మరియు ప్రధానోపాధ్యాయుడు కి మండల విద్యాధికారి నిజాముద్దీన్ సోమవారం కున్సీ పాఠశాలను సందర్శించి అభినందనలు తెలిపారు.అదేవిధంగా మండలంలోనే నల్లే శివరాజ్ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు నల్లే శివరాజ్ మాట్లాడుతూ గత ఏడాది జరిగిన బదిలీల పదోన్నతులో భాగంగా సొంత గ్రామంలో తాను చదువుకున్న పాఠశాలలో పోస్టింగ్ తీసుకోవడం చాలా సంతోషం గా ఉందన్నాడు. అలాగే గత సంవత్సరం విద్యార్థులకు చదువుతోపాటు ఆటలలో కూడా ఆసక్తి పెంచి మైరాడ స్వచ్ఛంద సంస్థ ద్వారా దాదాపు 20వేల విలువ గల ఆట వస్తువులను సమకూర్చుకోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా సగర సంఘం ఆధ్వర్యంలో దాదాపుగా 150 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను ఇప్పించడం జరిగిందని అన్నారు, గ్రామస్తుల సహకారంతో పాఠశాలకు లో జాతీయ నాయకుల బొమ్మలు వేయించి అందంగా ముస్తాబు చేశాము అని అన్నారు, ఈ విద్యా సంవత్సరం బడిబాట కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు ముద్రించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వము ఇచ్చే ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత బట్టలు,మధ్యాహ్నం భోజనం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించామని అన్నారు, ఈ విద్యా సంవత్సరంలో 65 మంది ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను నూతనంగా బడిలో చేర్పించామని అన్నారు. ఈ విధంగా పాఠశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాల సంఖ్యను 215 మంది విద్యార్థులను పెంచామన్నారు.




# బాధితుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా ఆదిలాబాద్ పోలీసు ముఖ్య కార్యాలయం నందు సోమవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి నేరుగా పోలీసు ముఖ్య అధికారికి తమ సమస్యలను విన్నవించుకున్నారు.సమస్యలను విన్న వెంటనే జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి బాధితుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు.బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే పోలీసు వ్యవస్థ పై వారికి నమ్మకం మరింత పెరుగుతుందని తెలిపారు.పోలీసు ముఖ్య కార్యాలయానికి దాదాపు 73 ఫిర్యాదులు అందాయని,ఇందులో ప్రజలకు అందించబడిన వెసులుబాటును వినియోగించుకుంటున్నారని అన్నారు.అదేవిధంగా సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీని నేరుగా సంప్రదించలేని వారు 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని లేదా ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా తెలియజేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు.పోలీసు ముఖ్య అధికారిని సంప్రదించిన ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.తమ సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్న జిల్లా ఎస్పీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు,ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత,వామన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు: మహమ్మద్ అలీ షబ్బీర్

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పేర్కొన్నారు. ఆయన నిజామాబాద్ జిల్లా కేంద్రం అర్బన్ నియోజకవర్గంలోని నాందేవ్ వాడ, సీఎం రోడ్, టెలిఫోన్ కాలనీ, గోశాల సతీష్ నగర్, ఆటోనగర్, ఎమ్మార్ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తూ ఆయన మాట్లాడారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా, పేదలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నాం. కాంగ్రెస్ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుంది. సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్నట్లుగా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల 50 వేలు , ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించామని అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి 13 వందల మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. త్వరలో ఇంకా 2200 లబ్ధిదారులను ఎంపిక చేస్తారని వెల్లడించారు.




# సిర్పూర్ (టి) కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ రవి శ్రీనివాస్‌ను ఆరు సంవత్సరాలకు టీపీసీసీ సస్పెండ్ చేసింది

**సమయజ్యోతి న్యూస్, సిర్పూర్ %-% జూన్ 30, 2025**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అనుశాసన కమిటీ, ఛైర్మన్ మళ్ళు రవి నేతృత్వంలో సమావేశమై, సిర్పూర్ (టి) అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ రవి శ్రీనివాస్‌ను ఆరు సంవత్సరాల పాటు పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.రవి శ్రీనివాస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున సిర్పూర్ (టి) స్థానం నుండి పోటీ చేసిన అభ్యర్థి. ఆయన పార్టీ మంత్రిని అయిన దానసరి అనసూయ సీతక్కపై మీడియా ముందు చేసిన ఆరోపణలు మరియు పార్టీపై చేసిన విమర్శలు తీవ్రంగా పరిగణనలోకి తీసుకున్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు కె. విశ్వప్రసాద్ ఈ మేరకు అధికారిక ఫిర్యాదు చేసినట్టు టీపీసీసీ వెల్లడించింది.అనుశాసన కమిటీ ప్రకారం, ఈ చర్య పార్టీ శాంతి, ఐక్యతను కాపాడటంలో భాగంగా తీసుకున్నదని, పార్టీకి భంగం కలిగించే చర్యలను ఎవరు చేసినా సహించబోమని స్పష్టం చేసింది.సస్పెన్షన్ అనంతరం రవి శ్రీనివాస్ స్పందిస్తూ, ఈ నిర్ణయంతో తాను ఏమీ కోల్పోలేదని పేర్కొన్నారు. "సేపట్లోనే నా రిటర్న్ గిఫ్ట్ చూస్తారు," అని స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సవాల్ విసిరారు. మంత్రివర్యురాలు సీతక్క తలపోక బుద్ధితో టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్‌పై ఒత్తిడి తెచ్చి తనపై చర్యలు తీసేలా చేసినట్లు ఆరోపించారు. "ఇది ఆమె అహంకారానికి నిదర్శనం," అని విమర్శించారు.రవి శ్రీనివాస్ తాను చాలా కాలంగా ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, వారి మద్దతును సంపాదించుకున్నానని, తన కృషి ప్రజల హృదయాలలో నిలిచిపోతుందని పేర్కొన్నారు



# సర్కార్ బడి కార్యక్రమానికి అపూర్వ స్పందన

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

విద్యారంగంలో కొత్త శకం ప్రారంభమైందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి వాట్సాప్ వేదికగా సోమవారం ప్రకటించారు.తెలంగాణలో విద్యారంగం కొత్త ఒరవడిలో దూసుకెళ్తంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా రంగంలో జరుగుతున్న మార్పులు ఫలితాలిస్తున్నాయి. ఈ మార్పుల్ని గ్రామంలో ప్రతి తల్లిదండ్రి గర్వంగా చూసే పరిస్థితి వచ్చింది. ఇప్పటి వరకు ఖాళీగా ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపీపీఎస్ ఖిలాషాపూర్, రఘునాథపల్లి జంగావ్ పాఠశాలల్లో ఇప్పుడు ప్రవేశాలు ముగిశాయనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. "బడికి వెలుగు – గ్రామానికి గర్వం"అనే ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తున్న ప్రజా ప్రభుత్వమని తెలిపారు.



# నర్సంపేటలో తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్షకు బీసీ సంక్షేమ సంఘం సంఘీభావం

**సమయజ్యోతి న్యూస్ ఎ వరంగల్**

**ఎ జూన్ 30, 2025**





తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన శాంతియుత దీక్షకు బీసీ సంక్షేమ సంఘం పూర్తిగా సంఘీభావం తెలిపింది. ఈ దీక్ష నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద జూన్ 30న నిర్వహించబడింది.దీక్ష సందర్భంగా మాట్లాడిన నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారుల బలిదానాలను మాజీ టీఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించకపోవడంపై గాఢ విమర్శలు చేశారు. వారి కృషికి సరైన గుర్తింపు ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు."మునుపటి టీఆర్ఎస్ ప్రభుత్వం, కె. చంద్రశేఖర్ రావు నేతృత్వంలో, రోడ్ బ్లాకేడ్‌లు, రైల్ రోకోలు, సకలజనుల సమ్మెళను నిర్వహించిన ఉద్యమకారులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వారికి తగిన న్యాయం లేదా గుర్తింపు ఇవ్వలేదు," అన్నారు శ్రీనివాస్.అలాగే 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఆయన గుర్తుచేశారు."ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ?25,000 పెన్షన్, ఉచిత రైల్వే మరియు బస్సు పాసులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని తమ మేనిఫెస్టోలో పేర్కొంది. ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చాల్సిన సమయం వచ్చింది," అన్నారు.ఈ హామీలను అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ ఉద్యమాలు తలెత్తే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.దీక్ష ముగింపులో డ్యాగల శ్రీనివాస్ నిమ్మరసం అందజేసి దీక్షను శాంతియుతంగా ముగించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులు బేటి విశ్వబంధు (భాస్కర్), మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, గాండ్ల శ్రీనివాస్, గోపగాని నాగరాజు గౌడ్, నూనె రంజిత్ ముదిరాజ్, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పాల్గొన్నారు.ఈ శాంతియుత దీక్ష ద్వారా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, ప్రభుత్వంపై వాటిని నెరవేర్చాల్సిన బాధ్యతను గుర్తు చేస్తూ శక్తివంతమైన సందేశం వెలువడింది

# కార్మిక,కర్షక సమ్మెను జులై 9న విజయవంతం చేద్దాం. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.. నారాయణ పేట జిల్లా**

శతాబ్ది కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, కొన్నింటిని రద్దుచేసి యజమానులు అనుకూలంగా మార్చుకొన్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డిఏ ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్న రద్దు చేయాలని కోరుతు జూలై 9 న జరిగే సమ్మెలో అంగన్వాడి ఉద్యోగులు పాల్గోనాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో కృష్ణ మండల అంగన్వాడీ సూపర్వైజర్ అరుణకు అంగన్వాడీ టీచర్స్ సమ్మె నోటీసు ఇచ్చారు.కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించడం సంఘం పెట్టుకొని సంఘటితంగా పోరాడే రాజ్యాంగపు హక్కును కాదనడం తదితర అనేక కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా జూలై 9 న జరిగే దేశవ్యాప్త కార్మిక కర్షక జాతీయ సమ్మెలో పాల్గొనాలని కోరారు . ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం కలిగిస్తే ఉద్యమించడమే మార్గం తప్ప మరొకటి లేదని తెలిపారు.లక్షల కోట్ల రూపాయలు బడా పెట్టుబడిదారులకు పారిశ్రకవేత్తలకు రుణ మాఫీలు ప్రకటిస్తున్న అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు . పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత ఒంటి సదుపాయాలు



కార్మిక కర్షక సమ్మెతో నైనా ప్రభుత్వాలు దిగివచ్చి కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని కార్మిక హక్కులను కాపాడాలని కోరారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు మల్లమ్మ, లీలావతి,దౌలత్బీ,లక్ష్మి, కమల,మంజుల,జయంతి, విజయలక్ష్మి,అనిత,చంద్రకళ, జయ,సుమిత్ర కవిత తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్‌గా ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి నియామకం

**సమయజ్యోతి న్యూస్ , హనుమకొండ , జూన్ 30, 2025**

హనుమకొండ జిల్లాకు ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్‌గా సీనియర్ న్యాయవాది ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డిను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. హనుమకొండ జిల్లాలోని భూసంస్కరణల ప్రత్యేక కోర్టు మరియు మొదటి అదనపు జిల్లా కోర్టులో సివిల్ కేసుల విషయంలో ప్రభుత్వం తరఫున వాదించే బాధ్యతను ఆయన చేపడతారు. ఈ పదవిని ఆయన మూడు సంవత్సరాల కాలానికి నిర్వర్తించనున్నారు. హనుమకొండ పట్టణానికి చెందిన సత్యనారాయణ రెడ్డి గత 35 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. జిల్లాలోని ప్రముఖ క్రిమినల్ న్యాయవాది అర్శనపల్లి వెంకటేశ్వరరావు వద్ద జూనియర్‌గా తన వృత్తిని ప్రారంభించిన ఆయన, గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, నాల్గవ అదనపు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నన్ను గుర్తించి, నాపై నమ్మకంతో ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్ పదవిని అప్పగించిన ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నా వృత్తిపరమైన అనుభవంతో ప్రభుత్వ తరఫున సక్రమంగా వాదించి, న్యాయ పరంగా న్యాయం జరిగేలా కృషి చేస్తాను" అన్నారు.అనంతరం ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, జిల్లా ప్రభుత్వ ప్లీడర్ కె. నర్సింహారావు, అదనపు ప్రభుత్వ ప్లీడర్ నూకల వెంకటరమణారెడ్డి కలెక్టర్ స్నేహ శబరీష్‌ను మర్యాదపూర్వకంగా కలసి మొక్క బహుకరించారు.అదే రోజు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి మొక్క బహుకరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చింత నిఖిల్ కుమార్, సాయిని నరేందర్ పాల్గొన్నారు.ఈ



నియామకానికి సంబంధించి హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల బార్ అసోసియేషన్‌లు, న్యాయవాదులు, సీనియర్ లాయర్లు, కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు, ఐఎల్‌పీఏ సభ్యులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

# మరో రికార్డును బద్దలు కొట్టనున్న యశస్వి జైస్వాల్



జూలై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య రెండవ టెస్ట్ ప్రారంభం కానుంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని జట్టు టెస్ట్ సిరీస్‌లో 0-1తో వెనుకంజలో ఉంది. తప్పులను నుంచి నేర్చుకుని, జట్టు రెండవ టెస్ట్‌లో విజయంతో కమ్ బ్యాక్ చేయాలని భావిస్తోంది. మొదటి టెస్ట్‌లో సెంచరీ సాధించిన యశస్వి జైస్వాల్ ప్రపంచ రికార్డు సృష్టించే దిశగా అడుగులు వేస్తున్నాడు.లీడ్స్ లో జరిగిన తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 101 పరుగులు చేశాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 4 పరుగులు చేసి అవుటయ్యాడు. కానీ మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇదే ఊపులో పాకిస్తాన్ మాజీ బ్యాటర్ షాహిద్ అఫ్రిది ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడానికి సిద్ధంగా ఉన్నాడు. టెస్టు క్రికెట్లో అత్యంత వేగంగా 50 సిక్సర్లు బాదిన రికార్డు పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది పేరిట ఉంది. అతడు 46 ఇన్నింగ్స్‌లలో టెస్ట్ క్రికెట్‌లో 50 సిక్సర్లు బాదేశాడు. యశస్వి జైస్వాల్ విషయానికి వస్తే, భారత టెస్ట్ క్రికెట్‌లో 38 ఇన్నింగ్స్‌లలో 40 సిక్సర్లు కొట్టాడు. అతను 10 సిక్సర్లు కొడితే విధ్వంసకర బ్యాటర్ అఫ్రిది ప్రపంచ రికార్డును బద్ధలుకొట్టి సరికొత్త లిఖించుకోవచ్చు.యశస్వి జైస్వాల్ టెస్ట్ రికార్డు ఇంగ్లండ్‌పై బాగానే ఉంది. అతను ఇప్పటివరకు 11 ఇన్నింగ్స్‌లలో 27 సిక్సర్లు కొట్టాడు. అతను ఒకే జట్టుపై అత్యధిక సిక్సర్లు కొట్టాడు. అతను రెండవ టెస్ట్‌లో కూడా 10 సిక్సర్లు కొట్టకపోయినా, అఫ్రిది రికార్డును బద్దలు కొట్టడానికి అవకాశం ఉంది. అఫ్రిది రికార్డును బద్దలు కొట్టాలంటే జైస్వాల్ తరువాత 7 ఇన్నింగ్స్‌లలో 10 సిక్సర్లు కొడితే సరి.టెస్ట్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 50 సిక్సర్లు కొట్టిన రెండవ బ్యాటర్‌గా భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఉన్నాడు. ఇటీవల టెస్ట్ క్రికెట్ నుండి హిట్ మ్యాన్ రిటైర్మెంట్ తీసుకున్నాడు. అతను 51 ఇన్నింగ్స్‌లలో 50 టెస్టు సిక్సర్లను చేరుకున్నాడు. మాజీ కెప్టెన్ రోహిత్‌ను యశస్వీ జైస్వాల్ దాటేయడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. జైస్వాల్ ఇప్పటివరకు టెస్టుల్లో 20 మ్యాచ్‌లలో 38 ఇన్నింగ్స్‌లలో 1903 పరుగులు చేశాడు. ఈ టెస్టులో రాణిస్తే అతను 2000 టెస్ట్ పరుగులు పూర్తి చేసుకుంటాడు. టెస్టుల్లో జైస్వాల్ ఇప్పటివరకు 5 సెంచరీలు, 10 అర్ధ సెంచరీలు సాధించాడు.భారత్ ఇంతకు ముందు ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో 8 టెస్టులు ఆడగా, అందులో ఇంగ్లండ్ 7 గెలిచింది. 1 మ్యాచ్ డ్రాగా ముగిసింది. శుభ్‌మన్ గిల్ అండ్ టీమ్ ఈ టెస్ట్‌ను గెలిస్తే, ఈ స్టేడియంలో భారత్‌కు ఇదే తొలి విజయం కానుంది. తొలి టెస్టులో భారత్ నుంచి 5 శతకాలు నమోదైనా.. లోయర్ ఆర్డర్ అంతగా రాణించకపోవడం, కరుణ్ నాయర్, జడేజా బ్యాటింగ్ లో స్కోరు చేయకపోవడం జట్టుకు మైనస్ అయ్యాయి. బౌలింగ్ అటాక్ అంత స్ట్రాంగ్ గా కనిపించడం లేదు. జస్ప్రిత్ బుమ్రా పర్వాలేదనిపిస్తున్నాడు. రెండో టెస్టులో భారీ మార్పులతో టీమిండియా బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది.



# ఒకే ఫార్మాట్ కు వీడ్కోలు పలికా..

2024 టీ20 ప్రపంచ కప్ గెలిచి జూన్ 29 నాటికి భారత్ ఏడాది పూర్తి చేసుకుంది. బార్బడోస్‌లో జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి, 17ఏళ్ల తర్వాత టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. భారత జట్టు ప్రస్తుతం టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న భారత ఆటగాళ్లు ఈ సందర్భాన్ని కేక్ కట్ చేసి హ్యాపీగా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ విజయ వార్షికోత్సవ వేడుకలో రిషబ్ పంత్ రవీంద్ర జడేజా రిటైర్మెంట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇప్పుడది నెట్టింట్లో వైరల్ గా మారింది. ఈ వేడుక వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ వీడియో ప్రకారం.. అందులో రెండు కేకులు ఆర్డర్ చేశారు. 1 నిమిషం 10 సెకన్ల వీడియోలో, టీ20 విజేత కెప్టెన్ రోహిత్ శర్మ అక్కడ లేకపోవడంతో మొదట్లో ఏ ఆటగాడు కేక్ కట్ చేయడానికి ముందుకు రాకపోవడాన్ని మనం చూడవచ్చు. అప్పుడు టోర్నమెంట్‌లో అత్యధికంగా 17 వికెట్లు తీసిన అర్ష్‌దీప్ సింగ్ ముందుకు వచ్చాడు. కానీ బుమ్రా ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అని గుర్తు చేసిన వెంటనే, బుమ్రా, సిరాజ్ కలిసి కేక్ కట్ చేశారు. దీని తర్వాత ఆటగాళ్లందరూ ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ సందడి చేశారు. అంతేకాదు బౌలింగ్ కోచ్ టి దిలీప్‌కు తినిపించారు. అయితే ఈ వీడియోలోని ఒక ఫన్నీ సన్నివేశాం చోటుచేసుకుంది. బుమ్రా, పంత్ జడేజాకు కేక్ తినిపించి హ్యాపీ రిటైర్మెంట్ అని చెప్పారు. దానికి జడేజా నవ్వుతూ తాను ఒకే ఫార్మాట్ కు వీడ్కోలు పలికానంటూ స్పష్టం చేశారు. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత, జడేజా, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ %u%20 ఫార్మాట్ నుండి రిటైర్ అయ్యారు. రోహిత్ , కోహ్లీ ఇప్పుడు టెస్ట్ క్రికెట్ నుండి కూడా రిటైర్ అయిన సంగతి తెలిసిందే. అయితే తాను ఒకే ఫార్మాట్ నుండి రిటైర్ అయ్యానని పంత్ చేసిన ప్రకటనకు జడేజా నవ్వుతూ సమాధానం ఇచ్చారు. ఈ ముగ్గురితో పాటు భారత జట్టు కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా టీం ఇండియా పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మొత్తానికి ఈ ఫన్నీ వీడియో కాస్త నెట్టింట్లో వైరల్ అవుతోంది. కాగా భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో రెండో మ్యాచ్ జూలై 2 నుండి ఎడ్జ్‌బాస్టన్‌లో జరగనుంది. తొలి మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత భారత్ 0-1తో వెనుకబడి ఉంది. ప్పుడు రెండో టెస్ట్‌ను గెలవడం ద్వారా సిరీస్‌ను సమం చేయడానికి ప్రయత్నిస్తుంది. అయితే, ఇప్పటివరకు ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన 7 మ్యాచ్‌లలో భారత్ ఒక్కసారి కూడా గెలవలేదు, కాబట్టి టీమ్ ఇండియా దాని కొత్తకెప్టెన్ శుభ్‌మాన్ గిల్ డబుల్ సవాలును ఎదుర్కోవలసి ఉంటుంది.



# డీపీఎల్ రెండో సీజన్ కోసం సన్నాహాలు



అరంగేట్రం చేయనున్న కోహ్లీ, సెహ్వాగ్ వారసులు ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2024లో ప్రారంభమైంది. ఇప్పుడు రెండో సీజన్ కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2025 వేలం శనివారం, జులై 5న జరగనుంది. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ వేలం జాబితా చాలా ఆసక్తికరంగా ఉంది. వేలం జాబితాలో విరాట్ కోహ్లీ అన్న కొడుకు పేరు కూడా ఉంది. అంతే కాకుండా దిగ్గజ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కొడుకులు కూడా వేలం కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరేంద్ర సెహ్వాగ్ కొడుకు, విరాట్ కోహ్లీ అన్న కొడుకు పేరు కూడా ఆర్యవీర్ కావడం చాలా ఆసక్తికరమైన విషయం. 15 ఏళ్ల ఆర్యవీర్ కోహ్లీ.. విరాట్ కోహ్లీ అన్నయ్య వికాస్ కోహ్లీ కొడుకు. ఆర్యవీర్ ఒక లెగ్ స్పిన్ బౌలర్. ఆర్యవీర్ కోహ్లీ విరాట్ కోహ్లీ చిన్ననాటి కోచ్ రాజ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో వెస్ట్ ఢిల్లీ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. ఆర్యవీర్ కోహ్లీని వేలం జాబితాలోని కేటగిరీ సీలో ఉంచారు. గత సీజన్‌లో ఆర్యవీర్ కోహ్లీ ఢిల్లీ అండర్-16 జట్టు కోసం నామినేట్ చేయబడింది. ఢిల్లీ క్రికెట్‌లో నామినేట్ అయిన ఆటగాళ్లు 30 మందితో కూడిన తుది జట్టులో స్థానం సంపాదించిన వారు. అదే విధంగా వీరేంద్ర సెహ్వాగ్ 17 ఏళ్ల కొడుకు ఆర్యవీర్ సెహ్వాగ్ కూడా వేలం జాబితాలో ఉన్నాడు. అతడిని కేటగిరీ బీలో ఉంచారు. ఆర్యవీర్ సెహ్వాగ్ ఢిల్లీ అండర్-19 జట్టు తరఫున ఆడాడు. ఆర్యవీర్ సెహ్వాగ్ మేఘాలయపై 297 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. వీరేంద్ర సెహ్వాగ్ చిన్న కొడుకు వేదాంత్ సెహ్వాగ్‌ను కూడా కేటగిరీ బీలో ఉంచారు. వేదాంత్ ఢిల్లీ తరఫున అండర్-16 క్రికెట్ ఆడాడు.ఈ సారి ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. గత సీజన్‌తో పోలిస్తే ఈ సారి ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో 2 కొత్త జట్లు ప్రవేశించనున్నాయి. ఈ 8 జట్ల పేర్లు ఈస్ట్ ఢిల్లీ రైడర్స్, నార్త్ ఢిల్లీ స్ట్రైకర్స్, వెస్ట్ ఢిల్లీ లయన్స్, సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్స్, పురానీ ఢిల్లీ 6, సెంట్రల్ ఢిల్లీ కింగ్స్.. 2 కొత్త జట్ల పేర్లు అవుటర్ ఢిల్లీ, న్యూ ఢిల్లీగా ఉన్నాయి.

# కోహ్లీ రికార్డుపై కన్నేసిన పంత్..

ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో, రిషబ్ పంత్ వరుసగా రెండు సెంచరీలు సాధించి అద్భుతమైన ఆటను కనబరిచాడు. 5 మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో అద్వితీయ స్కోరు సాధించిన తర్వాత, ఇప్పుడు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ రికార్డును బద్దలు కొట్టే అవకాశం అతనికి ఉంది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో రిషబ్ పంత్ సెంచరీ సాధిస్తే కోహ్లీ రికార్డు బ్రేక్ అవుతుంది. ఇంగ్లండ్‌పై అత్యధిక సెంచరీలు చేసిన టెస్ట్ రికార్డు ప్రమాదంలో ఉంది. భారత టెస్ట్ వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ విరాట్ కోహ్లీ పెద్ద రికార్డును దృష్టిలో ఉంచుకుని ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లోకి అడుగుపెడతాడు. లీడ్స్ టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు సాధించిన తర్వాత, రెండవ మ్యాచ్‌లో కూడా అతని నుండి ఇలాంటి ఆట ఆశించబడుతుంది. అయితే, ఈ సెంచరీ ఇన్నింగ్స్ భారత జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. 371 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన ఆతిథ్య ఇంగ్లాండ్ గెలిచింది. ఇంగ్లాండ్‌పై టెస్టుల్లో భారతదేశం తరపున అత్యధిక సెంచరీలు (ఐదు) చేసిన రెండవ ఆటగాడిగా కోహ్లీ ఉన్నాడు. పంత్ ఇంగ్లాండ్ పై ఐదు టెస్ట్ సెంచరీలు కూడా చేశాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో పంత్ మరో సెంచరీ చేస్తే, అతను కోహ్లీని మించిపోతాడు. 5 మ్యాచ్‌ల సిరీస్‌కు భారత జట్టు ఎంపిక కావడానికి ముందే విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పుడు అతను ఈ ఫార్మాట్‌లో ఆడటం కనిపించదు. ఇంగ్లాండ్‌పై టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారత ఆటగాళ్లలో అతను మహ్మద్ అజారుద్దీన్‌తో చేరతాడు. అదే సమయంలో, టీమ్ ఇండియా కొత్త టెస్ట్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ కూడా ప్రత్యేక రికార్డును సాధించడానికి దగ్గరగా ఉన్నాడు. అతను మరో సెంచరీ సాధిస్తే, ఇంగ్లాండ్ గడ్డపై భారత కెప్టెన్‌గా అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాళ్లలో అతను చేర్చబడతాడు. గిల్ తన పేరు మీద రెండు టెస్ట్ సెంచరీలు కలిగి ఉంటాడు. కోహ్లీ మరియు మహ్మద్ అజారుద్దీన్ తర్వాత ఇంగ్లాండ్‌లో రెండు సెంచరీలు సాధించిన భారత కెప్టెన్ అవుతాడు.తొలి టెస్టులో టీమిండియా రెగ్యులర్ స్పిన్నర్ లేకుండానే బరిలోకి దిగింది. అయితే రెండో టెస్టులో మాత్రం ప్రధాన స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు అవకాశం ఇస్తారని సమాచారం. అందులోనూ ఎడ్జ్ బాస్టన్ పిచ్‌పై టర్న్ లభిస్తుంది. దాంతో కుల్దీప్ యాదవ్ రాణించే అవకాశం ఉంది. అతడితో పాటు అర్ష్‌దీప్ సింగ్‌ను కూడా తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉందని సమాచారం. అయితే అర్ష్‌దీప్ సింగ్ ను బుమ్రా స్థానంలో తీసుకుంటారా? లేదంటే మరో ప్లేయర్‌ను తప్పించి తీసుకుంటారా? అనేది తెలియాల్సి ఉంది. బుమ్రాకు రెండో టెస్టు నుంచి విశ్రాంతి కల్పిస్తారని జోరుగా ప్రచారం జరుగుతుంది. అయితే అతడు నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేశాడు. ఇక పిచ్ విషయానికి వస్తే.. నాలుగో ఇన్నింగ్స్ కష్టంగా ఉంటుంది.

# కేశవ్ మహరాజ్ డబుల్ సెంచరీ

ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 628 వికెట్లు తీసిన సౌతాఫ్రికా స్టార్ స్పిన్నర్ కేశవ్ మహరాజ్ అరుదైన ఘనతను సాధించాడు. టెస్ట్ ఫార్మాట్‌లో 200 వికెట్లు తీసి ఔరా అనిపించాడు. ఈ ఘనత సాధించిన దక్షిణాఫ్రికా తరపున తొలి బౌలర్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా, జింబాబ్వే మధ్య జరిగిన తొలి టెస్టులో ఈ స్పిన్నర్ చరిత్ర సృష్టించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 418/9 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన దక్షిణాఫ్రికా, అద్భుతమైన బౌలింగ్ ద్వారా రెండో రోజు జింబాబ్వేను 251 పరుగులకు ఆలౌట్ చేసి 167 పరుగుల భారీ ఆధిక్యాన్ని సంపాదించింది. టెంబా బావుమా గాయపడటంతో దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా కేశవ్ మహారాజ్ ఉన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు తీసి మహారాజ్ పెద్ద రికార్డు సృష్టించాడు.వియాన్ ముల్డర్ నాలుగు వికెట్లు తీసి జింబాబ్వే పతనాన్ని శాసించాడు. అరంగేట్రం చేసిన కోడి యూసుఫ్, కేశవ్ మహారాజ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. ఈ వికెట్లతో, కేశవ్ మహారాజ్ టెస్ట్ క్రికెట్‌లో డబుల్ సెంచరీ వికెట్లు పూర్తి చేశాడు. అతను టెస్టుల్లో 200 వికెట్లు పూర్తి చేశాడు. దక్షిణాఫ్రికా తరపున ఈ ఘనత సాధించిన దేశం నుండి మొదటి స్పిన్నర్ అయ్యాడు. మహారాజ్ 16.4 ఓవర్లలో 70 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు. దక్షిణాఫ్రికా తరపున టెస్ట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఇప్పటికే నిలిచాడు. కేశవ్ మహారాజ్ హనుమాన్ భక్తుడు. వికెట్ తీసిన ప్రతిసారి అతడు దేవుడిని మొక్కడం ఆనవాయితీ.

2016లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో మహారాజ్ తన అరంగేట్రం చేశాడు. అప్పటి నుండి ఈ ఫార్మాట్‌లో క్రమం తప్పకుండా ఆడుతున్నాడు. ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో చాలా కాలం పాటు కష్టపడి పనిచేసిన తర్వాత, అతనికి జాతీయ జట్టులో అవకాశం లభించింది. ఈ ఫార్మాట్‌లో అతడు 628 వికెట్లు సాధించాడు. దక్షిణాఫ్రికా అత్యుత్తమ స్పిన్నర్. వికెట్ల పరంగా దక్షిణాఫ్రికాకు చెందిన రెండవ అత్యంత విజయవంతమైన స్పిన్నర్ హ్యూ టేఫీల్డ్. ఈ జాబితాలో పాల్ ఆడమ్స్ మూడవ స్థానంలో ఉన్నారు. పాల్ హారిస్, నిక్కీ బోజే నాలుగు, ఐదవ స్థానంలో ఉన్నారు.



# సెంటిమెంట్‌తో పాటు ఎమోషన్స్

## తమ్ముడు చిత్రంపై దర్శకుడు శ్రీరామ్ వేణు

సంక్రాంతికి వస్తున్నాం‘ బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ ‘ తమ్ముడు‘. నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిరిమ్మస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు.‘తమ్ముడు‘ సినిమా జూలై 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను డైరెక్టర్ శ్రీరామ్ వేణు వివరించారు.‘తమ్ముడు‘ సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు డిఫరెంట్ లేయర్స్ ఉంటాయి. ట్రైలర్ లో కథ ఎలా ఉండబోతుందో చెప్పాం. సెన్సార్ వాళ్లు కొన్ని కట్స్ చెప్పారు. మేము ఆ కట్స్ వద్దు అనుకున్నాం. ఒప్పుకుంటే యు బై ఎ సర్టిఫికెట్ ఇచ్చేవాళ్లు. సినిమాలోని ఎస్సెన్స్ ను సరిగ్గా ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలనే కట్స్ లేకుండా ఎ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఇది మా అందరి ఉమ్మడి నిర్ణయం. దిల్ రాజు గారు ఒక్కరే ఈ డెసిషన్ తీసుకోలేదు. సినిమాలో అంతగా హింస లేదు. ఈ కథలో హీరోతో పాటు ఐదుగురు లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, దిత్య ముఖ్యమైన పాత్రలుచేశారు. హీరో అంటే ఇంత లెంగ్త్ ఉండాలి అనేది‘తమ్ముడు‘లో ఉండదు. హీరోతో పాటు ఐదుగురు వుమెన్ క్యారెక్టర్స్ బలంగా ఉంటాయి. ‘ తమ్ముడు‘ కథ విని దిల్ రాజు గారు బ్జడెట్ గురించి ఆలోచించకుండా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. తమ్ముడు‘ ప్రమోషన్స్‌లో అందరూ పాల్గొంటున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ బిజీ వల్లనేను ఎక్కువగా పార్టిసిపేట్ చేయలేకపోతున్నా. ప్రమోషన్స్ కు డైరెక్టర్స్ లీడ్ తీసుకోవడం అనేది ఇప్పుడు ట్రెండ్ గామారింది. మేమూ అదే ఫాలో అవుతున్నాం. ఒక గర్వంనిలబడటానికి జరిగిన యుద్ధమే తమ్ముడు మూవీ. బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా కథలో ఉన్నా అనేకలేయర్స్ తో మూవీ సాగుతుందని వివరించారు.







# అదిరిపోయేలా హరిహర వీరమల్లు ట్రైలర్

## కింగ్‌డమ్ మూవీ చూసాక చెప్పండి

## హైప్ క్రియేట్ చేసిన నిర్మాత నాగవంశీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారి నటిస్తున్న పిరియాడిక్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు' సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. తొలుత జూన్ 12న విడుదల కావాల్సిన ఈ చిత్రం, కొన్ని కారణాల వల్ల జూలై 24కు వాయిదా పడింది. అయితే ఈ లోపు అభిమానుల్లో ఉత్సాహం పెంచేందుకు జూలై 3న ట్రైలర్‌ని విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.అయితే ఈ ట్రైలర్‌పై నిర్మాత నాగవంశీ సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.మీరు ఏమి ఊహిస్తున్నారో నాకు తెలియదు? కానీ జూలై 3న రండి. మీకో పెద్ద సర్‌ప్రైజ్ ఉంది!హరిహర వీరమల్లు ట్రైలర్ అసాధారణంగా ఉంటుంది. మీరు గతంలో ఎప్పుడు పవన్‌ని చూడని విధంగా చూస్తారు.అంతేకాదు దానిని ఫీల్ అవుతూనే దానిని గురించి చర్చిస్తారంటూ హైప్ క్రియేట్ చేశారు. ఈ వ్యాఖ్యలతో ఫ్యాన్స్ లో ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పవన్ కళ్యాణ్ యాక్షన్, డైలాగ్ డెలివరీ, స్క్రీన్ ప్రెజెన్స్ ఎలా ఉంటుందో చూడాలని వారు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. పవన్ కళ్యాణ్ ఇందులో ఓ పోరాట యోధుడి పాత్రలో కనిపించనున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మ్యూజిక్ డైరెక్టర్ గా ఎం.ఎం. కీరవాణీ సంగీతాన్ని అందిస్తున్నారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తయిన ఈ సినిమా జూలై 24న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్, గ్రాండ్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా, తెలుగు ప్రేక్షకులకే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించనుంది. మరోవైపు నిర్మాత నాగ వంశీ తాజాగా విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' సినిమా గురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పై సోషల్ మీడియాలో ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై నాగ వంశీ స్పందిస్తూ..‘కింగ్‌డమ్‌కు సంబంధించి ఏ పోస్ట్ చేసినా ట్రోల్స్ వస్తున్నాయనేది నిజం. కాకపోతే నన్ను నమ్మండి? సినిమా విడుదలయ్యాక, వెండితెరపై అద్భుతం చూపించేందుకు మా టీమ్ ఎంతో కష్టపడుతోంది. ఈ మూవీ చూసిన తర్వాత మీరు ఫీల్ అయ్యే అనుభవం అసాధారణంగా ఉంటుంది అని తెలిపారు.






# జూలై 11న మిరపకాయ్ రీ రిలీజ్

మాస్ మహారాజ రవితేజ మళ్లీ తన అభిమానులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీని అందించేందుకు రెడీ అయ్యాడు. రవితేజ నటించిన 'మిరపకాయ్' మూవీ గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించగా, ఈ సినిమాలో రవితేజ యాక్టింగ్‌కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇప్పుడు ఈ సినిమాను రీ-రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. జులై 11న 'మిరపకాయ్' చిత్రాన్ని రీ-రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. హనుమాన్ మీడియా ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు, ఈ సినిమాలో అందాల భామ రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేత్ హీరోయిన్లుగా నటించగా, రమేష్ పుప్పల ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశారు. థమన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. 'మిరపకాయ్' మూవీ రీ-రిలీజ్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్స్‌తో పాటు ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నది మరో క్యారెక్టర్.. రిచా గంగోపాధ్యాయ్ ఫ్రెండ్ పాత్రలో కనిపించిన స్నిగ్ధ. నటనా శైలితో పాటు తన ప్రత్యేకమైన వాయిస్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న స్నిగ్ధ, అప్పట్లో బాగా పాపులర్ అయ్యింది. తాజాగా 'మిరపకాయ్' రీ-రిస్ట్ ప్రకటన వెలువడిన నేపథ్యంలో, స్నిగ్ధ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ‘మాస్ రాజా రవితేజ కుమ్మేసిన బ్లాక్‌బస్టర్ 'మిరపకాయ్' మళ్లీ థియేటర్లలోకి వస్తోంది. తప్పకుండా చూడండి!' అంటూ ఆమె ఓ పోస్ట్ కూడా చేసింది. అయితే ఆమె పూర్తిగా గుర్తుపట్టలేనంతగా మారిపోయింది.

# రాజాసాబ్ ను కిరణ్ అబ్బవరం కాపీ కొట్టాడా?

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్‌లో వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా చిత్రాలు చేస్తున్నారు. ఇక ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కె రాంప్.. ఈ చిత్రానికి జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. యుక్తి తర్జా కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాను హాస్య మూవీస్ మరియు రుద్రాంశ్ సెల్యులాయిడ్స్ బ్యానర్లపై రాజేష్ దండ మరియు శివ బొమ్మక్ నిర్మిస్తున్నారు.ఈ రోజు చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేతులతో లుంగీ పట్టుకుని స్టైల్‌గా ముందుకు నడుస్తున్న విధానం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆయన వెనుక భాగంలో్ ÷ర్ ఎఫెక్ట్‌లతో తయారైన హార్ట్ షేప్ బాటిల్స్ డెకరేషన్ బాగుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే కొన్ని వర్గాలు ఈ పోస్టర్ డిజైన్‌ను ప్రభాస్ నటించిన 'రాజాసాబ్' మూవీ పోస్టర్‌కు పోలికలు ఉన్నాయని అంటున్నారు. ఈ విషయం పై యూనిట్ ఇంకా స్పందించలేదు.ఇక ఈ సినిమాకు చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.కిరణ్ అబ్బవరం ? చేతన్ భరద్వాజ్ కలయికలో ఇది మూడో చిత్రం. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'ఎస్ఆర్ కళ్యాణమండపం', 'వినరో భాగ్యము విష్ణు కథ' చిత్రాలు మంచి స్పందన పొందాయి. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధమయ్యారు. రాంప్ చిత్రం 2025లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మాస్ కామెడీ, ఎమోషన్స్, యాక్షన్ అంశాలతో ఈ సినిమా మంచి హైప్‌ను సొంతం చేసుకుంటోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ తో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. మరి కిరణ్ అబ్బవరం ఈసారి బాక్సాఫీస్ దగ్గర ఏ మేరకు మెప్పిస్తారో చూడాలి. ఇక ఇదిలా ఉంటే కిరణ్ అబ్బవరం సతీమణి రహస్య గోరఖ్ ఈ ఏ డాది మేలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ఈ అద్భుతమైన క్షణాన్ని సోషల్ మీడియా వేదికగా ఫ్యాన్స్‌తో ఫొటోను షేర్ చేశాడు. కొడుకు వచ్చిన వేళా విశేషంతో మూవీతో పెద్ద సక్సెస్ అందుకుంటాడా అనేది చూడాలి.





# పూరీ,ఛార్మితో కలసిపోయిన జెబిఎన్

టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో ఓ సినిమా వస్తుంది. డబుల్ ఇస్మార్ట్ వంటి డిజాస్టర్ తర్వాత ఎలాగైనా హిట్ కొట్టాలని పట్టుదలగా ఉన్నాడు పూరి. ఈ నేపథ్యంలో సేతుపతితో సినిమా కోసం కథ చాలా పవర్ఫుల్ గా రెడీ చేశాడని టాక్ ఉంది. పూరి, విజయ్ సేతుపతి కాంబోలో మొదటి సినిమా కావడంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ టబూ, కన్నడ స్టార్ దునియా విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.విజయ్ సేతుపతి సరసన సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. కాగా ఈ సినిమాను పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై ఛార్మి, పూరి జగన్నాథ్ సంయుక్తంగా నిర్మాణం చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో మరొక నిర్మాత వచ్చి చేరాడు. జేబీ మోషన్ పిచర్స్ అధినేత జెబి నారాయణ నిర్మాతగా పూరి సేతుపతి సినిమా కోసం పూరి కనెక్ట్స్ తో చేతులు కలిపారు. ఈ విషయాన్నీ అధికారికంగా ప్రకటించింది టీమ్. భారీ కాస్టింగ్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి విష్ణు రెడ్డి సీఈఓగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ లో బిజీగా ఉన్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే స్టార్ట్ కానుంది. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు 'బెగ్గర్' తో పాటు 'భవతి బిక్షామ్



# అల్లరి నరేశ్ ఆల్కహాల్ మూవీ

టాలీవుడ్‌లో మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్‌లో అల్లరి నరేష్ కూడా ఒకరు. నటన పరంగా ప్రాణం పెట్టి ప్రేక్షకులకి మంచి వినోదం పంచేందుకు ఎంతో ప్రయత్నిస్తుంటారు. తన నటనతో ఎంత నవ్వించగలడో అంతే రీతిలో ఏడిపించగలడు ఈ అల్లరోడు. ఒకప్పుడు కామెడీ సినిమాలే చేసిన అల్లరి నరేష్ ఇప్పుడు జానర్ మార్చి సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడు అల్లరి నరేష్ తన 63వ సినిమాతో బిజీగా ఉండగా, ఈ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. అల్లరి నరేష్ తన కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను విభిన్న కథలతో విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నాడు. నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన మెహర్ తేజ్ దర్శకత్వంలో ఓ నూతన చిత్రంలో నటిస్తున్నారు. ఇది అల్లరి నరేష్ కెరీర్‌లో 63వ చిత్రంగా రూపుదిద్దుకుంటోంది. ఈ రోజు అల్లరి నరేష్ పుట్టినరోజు సందర్భంగా, సినిమా యూనిట్ టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమాకు 'ఆల్కహాల్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ పోస్టర్‌లో నరేష్ ఆల్కహాలిజం లో మునిగి పోయినట్టుగా కనిపిస్తున్నారు. ఇది ఒక భ్రమ, వాస్తవికత మధ్య నడిచే కథ అని అర్థమవుతోంది. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ మరియు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రుహాని శర్మ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుండగా, గిబ్రాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. వివిధ భావోద్వేగాలతో నిండి ఉండే ఈ సినిమా, అల్లరి నరేష్‌కి మరో హిట్‌గా నిలవనుందని సినీ వర్గాలు ఆశిస్తున్నారు.ఇక ఈ రోజు అల్లరి నరేష్ బర్త్ డే కాగా, ఆయనకి సోషల్ మీడియాలో అభిమానుల నుండే కాక సినీ ప్రముఖుల నుండి కూడా పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.




EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685